# ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
| prajakshetram.in |







సంపుటి: 01 | సంచిక: 266 | హైదరాబాద్ | బుధవారం | 12-03-2025 | పేజీలు: 08

సుంకాల తగ్గింపుపై అమెరికాకు

## క్లారిటీ ఇచ్చిన భారత్

అమెరికాకు ఎలాంటి హామీ ఇవ్వలేదని వెల్లడి


02

# కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ శాసనసభాపక్ష సమావేశం





అసెంబ్లీ వద్ద మూడంచెల భద్రత ఏర్పాట్లు

అసెంబ్లీ సమావేశాలు, ఎమ్మెల్సీ ఎన్నికలపై చర్చ

బీఆర్ఎస్ వ్యూహం పై ఎమ్మెల్యేలకు దిశా నిర్దేశం

**మార్చ్ 11(ప్రజాక్షేత్రం), తెలంగాణ బ్యూరో:**

నేటి నుంచి తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి. అసెంబ్లీ వద్ద మూడంచెల భద్రత ఏర్పాట్లు చేశారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా నిరసనలు, ర్యాలీలు, ధర్నాలకు పోలీసులు అనుమతులు నిరాకరించారు. రేపు ఉదయం 11 గంటలకు అసెంబ్లీలో ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగిస్తారు. ఇప్పటికే అన్ని శాఖల ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం, మంత్రుల సమావేశం జరిగింది. ఆయా శాఖలకు బడ్జెట్ లో నిధుల కేటాయింపు పై ప్రతిపాదనలు సమర్పించారు. ఈనెల 19 లేదా 20న ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క వార్షిక బడ్జెట్ ను ప్రవేశ పెట్టనున్నారు. ఈసారి మూడు లక్షల 20 వేల కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టె

మిగతా 2వ పేజీలో

## కాలుష్య కోరల్లో భారతీయులు..

ప్రపంచ మొదటి 20 నగరాల లిస్ట్ లో 13 భారత్ లోని నగరాలే

అస్సాంలోని బర్నిహాట్ నగరం భారత్ లోనే అత్యంత కాలుష్య నగరంగా గుర్తింపు


02

నిజామాబాద్‌లోని మార్కెట్ యార్డుకు

## పోటెత్తిన పసుపు..

50 వేల బస్తాలకు పైగా అమ్మకానికి వచ్చిన పసుపు

కనీస మద్దతు ధర క్వింటాకు 500 ధర తగ్గింపు

కటాఫ్ ధరకు కొనుగోలు

చేయలేమని నిన్న కొనుగోళ్ల నిలిపివేత


02

## కేంద్రమంత్రులతో కోమటి రెడ్డి భేటీ..

రింగ్ రోడ్డు,

ఎయిర్ పోర్టులపై చర్చ

రెండు నెలలలో నిర్ణయం

తీసుకుంటామన్న గడ్కరీ


02

## తెలంగాణ గ్రూప్2 ఫలితాలు విడుదల

783 పోస్ట్ ల భర్తీకి 2022 డిసెంబర్ లో నోటిఫికేషన్

అధికారిక వెబ్ సైట్ లో

పూర్తి వివరాలు

అభ్యర్థుల జనరల్

ర్యాంకింగ్ లిస్ట్ ను ప్రకటన



02

పసుపు రైతులు అల్లాడుతుంటే..

## రేవంత్ సర్కార్ ఏం చేస్తోంది?

15 వేల మేర మద్దతు ధర

కల్పిస్తామన్న రాష్ట్ర ప్రభుత్వ హామీ ఏమైంది

కనీసం రూ. 9 వేలు రాని పరిస్థితి

రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించడానికి

చర్యలు తీసుకోకపోవడం దారుణం

పసుపు రైతుల ఆందోళనలు

ప్రభుత్వానికి కనిపించడం లేదా..?

రేవంత్ సర్కార్‌ను ప్రశ్నించిన ఎమ్మెల్సీ కవిత


02

## నిరుద్యోగులకు గుడ్‌న్యూస్..

స్వయం ఉపాధి పథకం కింద రూ.5లక్షలు!

నేటి నుంచి

బడ్జెట్ సమావేశాలు

రాజీవ్ యువ వికాసం

పథకం ప్రకటన

మార్చి 15 నుంచి

దరఖాస్తుల స్వీకరణ


02

## కర్ణాటక అసెంబ్లీలో తెలంగాణ పథకాలపై చర్చ

- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డే ఆరు గ్యారంటీలు అమలు చేయడం కష్టమన్నారు
- అధికార కాంగ్రెస్ ను ప్రశ్నించిన ప్రతిపక్ష పార్టీలు
- కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రభుత్వ పథకాల అమలుకు ఎలా నియమిస్తారని మండిపాటు
- తప్పేముందని మండిపడ్డ.. డిప్యూటీ సీఎం డీకే శివకుమార్


02

ప్రజాక్షేత్రం
తెలుగు దినపత్రిక
12.03.2025
బుధవారం | హైదరాబాద్

## తెలంగాణ గ్రూప్2 ఫలితాలు విడుదల

**మార్చ్ 11(ప్రజాక్షేత్రం), తెలంగాణ బ్యూరో:**తెలంగాణ గ్రూప్ 2 పరీక్ష ఫలితాలను కాసేపటి క్రితమే విడుదల చేశారు. గతేడాది డిసెంబర్‌లో ఈ పరీక్ష రాసిన అభ్యర్థుల మార్కులతో పాటు జనరల్ ర్యాంకుల జాబితాను టీజీపీఎస్సీ వెబ్ సైట్ లో ఉంచింది. తుది కీ, మాస్టర్ క్వశ్చన్‌పేపర్లతో పాటు ఓఎంఆర్ షీట్లను డౌన్‌లోడ్ కోసం అధికారిక వెబ్‌సైట్‌లో ఉంచింది. రాష్ట్రంలో 783 గ్రూప్ 2 ఉద్యోగాల భర్తీకి నిర్వహించిన ఈ పరీక్షకు 5,51,943మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. గతేడాది డిసెంబర్ 15, 16 తేదీల్లో మొత్తం నాలుగు పేపర్లుగా ఈ పరీక్ష నిర్వహించగా.. పేపర్ 1కు 2,57,981 మంది, పేపర్2కు 2,55,490, పేపర్ 3కు 2,51,738, పేపర్ 4కు 2,51,486మంది అభ్యర్థులు హాజరైన విషయం తెలిసిందే.

## కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ శాసనసభాపక్ష సమావేశం



**మొదటిపేజి తరువాయి**

అవకాశం ఉంది. మార్చి 29 వరకు అసెంబ్లీ సమావేశాలు కొనసాగించనున్నట్లు సమాచారం.

కాగా..తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు ముందు తెలంగాణ భవన్‌లో కేసీఆర్ ఎమ్మెల్యేలతో సమావేశమయ్యారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ అనుసరించాల్సిన వ్యూహం పై ఎమ్మెల్యేలకు దిశా నిర్దేశం చేశారు. బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ పై చర్చలో ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయాలని నిర్ణయించారు. ఆరు గ్యారెంటీలకు బడ్జెట్ కేటాయింపులపై ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టె విధంగా చర్చలో పాల్గొనాలని కేసీఆర్ సూచించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలిన ఘటన పై ప్రభుత్వ తప్పిదం ఉందంటూ ఎత్తి చూపాలన్నారు. కాళేశ్వరం రిపేర్ చేయక పోవడంతోనే పంటలు ఎండుతున్నాయి అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని బీఆర్ఎస్ ప్లాన్ చేస్తోంది. రాష్ట్రం లోని వివిధ అంశాలపై వాయిదా తీర్మానాలు ఇచ్చి.. వాటిపై చర్చ కు గట్టిగా పట్టు పట్టాలని ఎమ్మెల్యే లకు కేసీఆర్ సూచించారు

## కేంద్రమంత్రులతో కోమటి రెడ్డి భేటీ..

- **రింగ్ రోడ్డు, ఎయిర్ పోర్టులపై చర్చ**
- **రెండు నెలలలో నిర్ణయం తీసుకుంటామన్న గడ్కరీ**

**మార్చ్ 11(ప్రజాక్షేత్రం), తెలంగాణ బ్యూరో:** కేంద్రమంత్రులు నితిన్ గడ్కరీ, రామ్మోహన్ నాయుడుతో తెలంగాణ మంత్రి కోమటి రెడ్డి, కాంగ్రెస్ ఎంపీలు వెంకట్‌రెడ్డి భేటీ అయ్యారు. రీజనల్ రింగ్ రోడ్డు, జాతీయ రహదారులు, ఎయిర్ పోర్టుల నిర్మాణం గురించి కేంద్రమంత్రులతో చర్చించారు. రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం పూర్తి చేసేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలపాలని కేంద్రమంత్రిని కోరినట్లు మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు."రెండు నెలలలో కేంద్రం నిర్ణయం తీసుకుంటుందని గడ్కరీ చెప్పారు. 95 శాతం భూసేకరణ పూర్తయింది. కేబినెట్ అప్రూవల్ వచ్చాక పరిహారం ఇస్తామన్నారు. హైదరాబాద్‌విజయవాడ ఆరు లైన్ల రహదారి నిర్మాణానికి టెండర్లు పిలవాలని కోరాం. రెండు ప్యాకేజీలు గా రోడ్డు నిర్మాణం జరిపేందుకు టెండర్లు పిలిచేందుకు అధికారులు గడ్కరీ ఆదేశాలిచ్చారు. శ్రీశైలం ఎలివెటెడ్ కారిడార్ ను వేగవంతం చేయాలని కోరాం. అటవీ భూములు, అనుమతులు రావాల్సి ఉన్నందున ప్రత్యేక సమావేశం పెట్టాలని అధికారులకు గడ్కరీ సూచించారు. సోమశిల కేబుల్ బ్రిడ్జి టెండర్లు పిలిచెందుకు కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు." అని మంత్రి వెల్లడించారు.

పర్వత మాల ప్రాజెక్టు కింద 5 రోప్ వేలు అడిగినట్లు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. "రామ్మోహన్ నాయుడు తో మామునూరు ఎయిర్ పోర్టు గురించి చర్చ జరిపాం. మామునూరు ఎయిర్ పోర్టుకు భూములు ఇచ్చేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారు. జీఎంఆర్ నుంచి ఎన్ ఓసి తీసుకున్నాం. మరికొన్ని అనుమతులు కేంద్రం నుంచి రావాల్సి ఉంది. రెండున్నరేళ్లలో మా ఎయిర్ పోర్టు పూర్తి చేస్తామని కేంద్రమంత్రి హామీ ఇచ్చారు. కొత్తగూడెం, రామగుండం పెద్దపల్లి ఎయిర్ పోర్ట్, ఆదిలాబాద్, నిజామాబాద్ జక్రాన్ పల్లి ఎయిర్ పోర్టు ఫిజబిలిటి పరిశీలించాలని ఎయిర్ పోర్టు అథారిటీ అధికారులను కేంద్రమంత్రి ఆదేశించారు. మామునూర్ ఎయిర్ పోర్టుకి 15 రోజుల్లో భూసేకరణ పూర్తవుతుంది. ఢిల్లీలో తెలంగాణ భవన్ నిర్మాణానికి వారం పది రోజుల్లో టెండర్లు పిలుస్తాం. పాతౌడి హౌస్‌లో అన్ని సదుపాయాలతో తెలంగాణ భవన్ నిర్మిస్తాం. డిజైన్లు సీఎం ముందుంచాం. అన్ని సదుపాయాలతో ఢిల్లీలో తెలంగాణ భవన్ నిర్మాణం ఉంటుంది." అని మంత్రి వ్యాఖ్యానించారు.

## నిరుద్యోగులకు గుడ్‌న్యూస్..

- **స్వయం ఉపాధి పథకం కింద రూ.5లక్షలు!**
- **నేటి నుంచి బడ్జెట్ సమావేశాలు**
- **రాజీవ్ యువ వికాసం పథకం ప్రకటన**
- **మార్చి 15 నుంచి దరఖాస్తుల స్వీకరణ**

**మార్చ్ 11(ప్రజాక్షేత్రం), తెలంగాణ బ్యూరో:** నేటి నుంచి బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. నిరుద్యోగ యువతకి ఉపాధి కోసం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రభుత్వం ప్రకటించింది. రూ. 6 వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభించనున్నారు. సంక్షేమ శాఖల ద్వారా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా నిరుద్యోగ యువతకి మూడు లక్షల నుంచి ఐదు లక్షల రూపాయల వరకు సాయం చేయనున్నారు. మార్చి 15 నుంచి దరఖాస్తుల స్వీకరిస్తారు. ఏప్రిల్ 5 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇదిలా ఉండగా.. రేపటి నుంచి తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి. అసెంబ్లీ వద్ద మూడంచెల భద్రత ఏర్పాట్లు చేశారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా నిరసనలు, ర్యాలీలు, ధర్నాలకు పోలీసులు అనుమతులు నిరాకరించారు. రేపు ఉదయం 11 గంటలకు అసెంబ్లీలో ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగిస్తారు. ఇప్పటికే అన్ని శాఖల ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం, మంత్రుల సమావేశం జరిగింది. ఆయా శాఖలకు బడ్జెట్ లో నిధుల కేటాయింపుపై ప్రతిపాదనలు సమర్పించారు. ఈనెల 19 లేదా 20న ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క వార్షిక బడ్జెట్ ను ప్రవేశ పెట్టనున్నారు. ఈసారి మూడు లక్షల 20 వేల కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టె అవకాశం ఉంది. మార్చి 29 వరకు అసెంబ్లీ సమావేశాలు కొనసాగించనున్నట్లు సమాచారం.

## నిజామాబాద్‌లోని మార్కెట్ యార్డుకు పోటెత్తిన పసుపు..

- **50 వేల బస్తాలకు పైగా అమ్మకానికి వచ్చిన పసుపు**
- **కనీస మద్దతు ధర క్వింటాకు 500 ధర తగ్గింపు**
- **కటాఫ్ ధరకు కొనుగోలు చేయలేమని నిన్న కొనుగోళ్ల నిలిపివేత**


**మార్చ్ 11(ప్రజాక్షేత్రం), తెలంగాణ బ్యూరో:** నిజామాబాద్‌లోని మార్కెట్ యార్డుకు పసుపు పోటెత్తింది. 50 వేల బస్తాలకు పైగా అమ్మకానికి పసుపు రావడంతో రైతులతో మార్కెట్ యార్డ్ మొత్తం సందడిగా మారింది. కనీస మద్దతు ధరతో కొనుగోలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ.. రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. మార్కెట్ యార్డ్ ముట్టడించి అక్కడి నుంచి బస్టాండ్ వరకు భారీ ర్యాలీ తీశారు. బస్టాండ్ ఎదుట రెండు గంటల పాటు ధర్నా చేపట్టారు. దీంతో.. నిన్న పసుపు కొనుగోళ్లు నిలిచిపోయాయి. జాయింట్ కలెక్టర్ నేతృత్వంలో వ్యాపారులు రైతులతో జరిపిన చర్చలు ముగిశాయి. కటాఫ్‌కు 500 ధర తగ్గిస్తే పసుపు యథావిధిగా కొనుగోలు చేస్తామంటూ వ్యాపారులు తేల్చిచెప్పడంతో చేసేదేమీ లేక రైతులు ఒప్పుకున్నారు.

దీంతో.. క్వింటాకు 500 ధర తగ్గిస్తూ, క్వింటాల్ పసుపు 9500 రూపాయలకు కొనుగోలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలోనే మార్కెట్ యార్డుకు పసుపు రైతులు పోటెత్తారు. పసుపు కొనుగోళ్లపై రైతులు అసంతృప్తి వ్యక్తం చేశారు. సీజన్ ప్రారంభం నుంచి క్వింటాల్‌కు 2 వేలకు పైగా ధర పతనం అయ్యిందని పసుపు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం క్వింటాల్‌కు రూ.18000 వరకు ధర పలుకగా.. ఈసారి రూ. 10వేల లోపు కనీస ధర పలుకుతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. నాణ్యత వంకతో ధరలు తగ్గుతున్నాయని మార్కెట్ చైర్మన్ చెబుతుండటంపై రైతులు తప్పుపడుతున్నారు. వ్యాపారులు, మార్కెట్ కమిటీ అధికారులు కుమ్మక్కయ్యారని రైతు సంఘాల నేతలు మండిపడుతున్నారు.



## పసుపు రైతులు అల్లాడుతుంటే.. రేవంత్ సర్కార్ ఏం చేస్తోంది?

- **15 వేల మేర మద్దతు ధర కల్పిస్తామన్న రాష్ట్ర ప్రభుత్వ హామీ ఏమైంది**
- **కనీసం రూ. 9 వేలు రాని పరిస్థితి**
- **రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించడానికి చర్యలు తీసుకోకపోవడం దారుణం పసుపు రైతుల ఆందోళనలు**
- **ప్రభుత్వానికి కనిపించడం లేదా..? రేవంత్ సర్కార్‌ను ప్రశ్నించిన ఎమ్మెల్సీ కవిత**



**మార్చ్ 11(ప్రజాక్షేత్రం), తెలంగాణ బ్యూరో:** పసుపు రైతుల ఆందోళనపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పందించారు. పసుపు రైతుల ఆందోళనలు రాష్ట్ర ప్రభుత్వానికి కనిపించడం లేదా? అంటూ ప్రశ్నించారు. గిట్టుబాటు ధర రాక పసుపు రైతులు అల్లాడుతుంటే ప్రభుత్వం ఏం చేస్తోందంటూ నిలదీశారు. మాటలు చెప్పిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకోవడానికి ముందుకు రావడం లేదు. క్వింటాలు పసుపుకు 15 వేల ధర కల్పిస్తామని ఎన్నికల సమయంలో రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కానీ ఇప్పుడు పసుపునకు కనీసం 9 వేలు రాని పరిస్థితి ఉంది. అయినా కూడా రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించడానికి చర్యలు తీసుకోకపోవడం దారుణమని కవిత ధ్వజమెత్తారు.

"ఇది రైతులను నయవంచన చేయడమే, మోసం చేయడమే. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం రూ.15 వేల మద్దతు ధర చెల్లిస్తూ పసుపు పంటను కొనుగోలు చేయాలి. పసుపు బోర్డు తీసుకొచ్చామని చెబుతున్న బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ కనీసం రైతులను పరామర్శించడం లేదు. పసుపు బోర్డుకు చట్టబద్ధత లేకపోవడంతో రైతులకు ప్రయోజనాలు కలగడం లేదు. పసుపుకు ధరలు పెంచుతామని, మరిన్ని ప్రయోజనాలు కల్పిస్తామని పసుపు బోర్డు ప్రారంభోత్సవంలో బండి సంజయ్ చెప్పారు. కానీ ఆ దిశగా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నట్లు కనిపించడం లేదు. కేంద్ర ప్రభుత్వం కూడా ముందుకు వచ్చి పసుపు రైతులను ఆదుకోవాలి" అని కవిత డిమాండ చేశారు.

## కర్ణాటక అసెంబ్లీలో తెలంగాణ పథకాలపై చర్చ

**తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డే ఆరు గ్యారంటీలు అమలు చేయడం కష్టమన్నారు**

**అధికార కాంగ్రెస్ ను ప్రశ్నించిన ప్రతిపక్ష పార్టీలు**


**కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రభుత్వ పథకాల అమలుకు ఎలా నియమిస్తారని మండిపాటు**

**తప్పేముందని మండిపడ్డ.. డిప్యూటీ సీఎం డీకే శివకుమార్**

**మార్చ్ 11(ప్రజాక్షేత్రం), నేషనల్ బ్యూరో:** కర్ణాటక అసెంబ్లీలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీలపై మంగళవారం చర్చ జరిగింది. కర్ణాటక ప్రభుత్వం తమ 5 గ్యారంటీల అమలు కోసం ఏర్పాటు చేసిన సమితుల్లో కాంగ్రెస్ కార్యకర్తలను అధ్యక్షులుగా నియమించి వారికీ కేబినెట్ హోదా కల్పించడంపై విపక్షాలు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశాయి. ప్రభుత్వ పథకాల అమలు పర్యవేక్షణకు స్థానిక ఎమ్మెల్యేలను నియమించకుండా, పార్టీ సభ్యుల కోసం కోట్లను ఖర్చు చేస్తున్నట్లు బీజేపీ సభ్యుడు ఎంపీ కృష్ణప్ప ఆరోపించారు. ఈ సందర్భంగా విపక్ష నేత ఆర్.అశోక్ కలగచేసుకుని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల చేసిన వ్యాఖ్యలను సభలో ప్రస్తావించారు.

**మీ సీఎం డబ్బు సమకూర్చడం సవాల్ అన్నారు..**

'గ్యారంటీల అమలుకు డబ్బు సమకూర్చటం ఎంత సవాలో తాను సీఎం అయిన తర్వాతే తెలిసొచ్చిందని, మీ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డే స్వయంగా వ్యాఖ్యానించారు. ఏటా రూ. 18 వేల కోట్లు పింఛన్లు, వేతనాలకు చెల్లిస్తూ గ్యారంటీల వ్యయాన్ని మోయటం భారమని ఒప్పుకొన్నారు. ఈ గ్యారంటీలపై జాతీయ స్థాయిలో చర్చ అవసరమని ఇటీవల ఓ మీడియా కాన్‌క్లేవ్‌లో సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. గ్యారంటీల అమలు కష్టమని పక్క రాష్ట్ర సీఎం అభిప్రాయపడుతుంటే, మీ (కర్ణాటక కాంగ్రెస్) కార్యకర్తలకు ఈ గ్యారంటీ అమలు పేరిట 5ఏళ్లలో రూ.50కోట్లు ఖర్చు చేసేందుకు సిద్ధం అయ్యారు' అని ఆర్.అశోక్ తీవ్రంగా విమర్శించారు. విపక్ష సభ్యుల వాదనలకు ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ బదులిస్తూ సర్కారు పథకాలను లబ్ధిదారులకు చేర్చేందుకు పార్టీ కార్యకర్తలు సహకరిస్తే తప్పేమిటని ప్రశ్నించగా, డీసీఎం సమర్థనపై విపక్ష సభ్యులు ఆందోళనకు దిగడంతో సభలో గందరగోళం నెలకొంది.




## గద్దర్ అవార్డులకు విధి విధానాలు ఖరారు

**మార్చి 13 నుంచి అవార్డుల కోసం దరఖాస్తుల స్వీకరణ**

**మార్చ్ 11(ప్రజాక్షేత్రం), తెలంగాణ బ్యూరో:** నంది అవార్డుల స్థానంలో తెలంగాణలో గద్దర్ అవార్డులు ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో 2014 నుంచి 2023 వరకూ ఒక్కో ఏడాదికి ఉత్తమ చలన చిత్రానికి అవార్డు ఇవ్వాలని నిర్ణయించింది. అవార్డులకు సంబంధించిన విధి విధానాలను తాజాగా ఖరారు చేసింది. మార్చి 13వ తేదీ నుంచి అవార్డుల కోసం దరఖాస్తులను స్వీకరించనుంది.

తొలి ఫీచర్ ఫిల్మ్, యానిమేషన్ ఫిల్మ్, సోషల్ ఎఫెక్ట్ ఫిల్మ్, డాక్యుమెంటరీ ఫిల్మ్, షార్ట్ ఫిల్మ్ విభాగాల్లోనూ ఈ అవార్డును ప్రదానం చేయనున్నారు. నటీనటులు, సాంకేతిక నిపుణులతో పాటు, ఫీచర్ ఫిల్మ్, జాతీయ సమైక్యత చిత్రం, బాలల చలనచిత్రం విభాగం, పర్యావరణం, హెరిటేజ్, చరిత్రపై తీసే చిత్రాలకు పురస్కారాలు అందజేయనున్నారు. తెలుగు సినిమాపై పుస్తకాలు, విశ్లేషణాత్మక వ్యాసాలు, నటీనటులు, సాంకేతిక నిపుణులకూ ఈ అవార్డును ఇవ్వనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. పైడి జయరాజ్, కాంతారావు, ఎం.ప్రభాకర్‌రెడ్డి పేర్లతో అవార్డులు కొనసాగించాలని నిర్ణయించింది.



## కాలుష్య కోరల్లో భారతీయులు..

- **ప్రపంచ మొదటి 20 నగరాల లిస్ట్ లో 13 భారత్ లోని నగరాలే.**
- **అస్సాంలోని బర్నిహాట్ నగరం భారత్ లోనే అత్యంత కాలుష్య నగరంగా గుర్తింపు.**



**మార్చ్ 11(ప్రజాక్షేత్రం), నేషనల్ బ్యూరో:** ప్రపంచవ్యాప్తంగా వాయు కాలుష్య స్థాయిలను పరిశీలించే స్విస్ వాయు నాణ్యత టెక్నాలజీ సంస్థ (IQAir) ఇటీవల విడుదల చేసిన 2024 ప్రపంచ వాయు నాణ్యత నివేదిక ప్రకారం.. అస్సాంలోని బర్నిహాట్ (Byrnihat) నగరం భారత్ లోనే అత్యంత కాలుష్య నగరంగా గుర్తింపు పొందింది. ఈ నివేదిక ప్రకారం.. భారతదేశం ప్రపంచంలో ఐదవ అత్యంత కాలుష్య దేశంగా నిలిచింది. ముఖ్యంగా, భారతదేశంలోని నగరాల్లో సూక్ష్మ ధూళి రేణువుల స్థాయి PM2.5లు చాలా అధికంగా నమోదయ్యాయి. అయితే, 2024లో భారతదేశంలో ఈ PM2.5 స్థాయిలు 7% తగ్గాయి. 2023లో 54.4 మైక్రోగ్రామ్‌లు ఉన్న ఈ స్థాయి, 2024లో 50.6 మైక్రోగ్రామ్‌లకు తగ్గింది.

IQAir నివేదిక ప్రకారం, 2024లో ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరాల్లో భారతదేశం 5వ స్థానంలో ఉంది. మొదటి స్థానంలో చాడ్, రెండవ స్థానంలో బంగ్లాదేశ్, మూడవ స్థానంలో పాకిస్తాన్, నాల్గవ స్థానంలో కాంగో ఉన్నాయి. అలాగే భారతదేశ రాజధాని న్యూఢిల్లీ ప్రపంచంలోనే అత్యంత కాలుష్య రాజధాని నగరంగా మరోసారి నిలిచింది. ఢిల్లీలో 2024లో సగటు వార్షిక PM2.5 స్థాయి 91.6 మైక్రోగ్రామ్‌లుగా నమోదైంది. ఇది 2023లో నమోదైన 92.7 మైక్రోగ్రామ్‌లతో పోలిస్తే కాస్త మెరుగైంది. ఇకపోతే, ప్రపంచవ్యాప్తంగా అత్యంత కాలుష్య నగరాల్లో టాప్ 20 నగరాల్లో 13 భారతదేశ నగరాలు ఉన్నాయి. వీటిలో బర్నిహాట్, ఢిల్లీ, ముల్లన్‌పూర్ (పంజాబ్), ఫరీదాబాద్, లోని, న్యూఢిల్లీ, గురుగ్రామ్, గంగానగర్, గ్రేటర్ నోయిడా, భివాడి, ముజఫర్‌నగర్, హనుమాన్‌గఢ్, నోయిడా లు ఉన్నాయి.

భారతదేశంలో 35% నగరాలు WHO పరిమితికి (5 మైక్రోగ్రామ్‌లు) కంటే 10 రెట్లు ఎక్కువ PM2.5 స్థాయిలను నమోదు చేశాయి. వాయు కాలుష్యం కారణంగా భారతదేశ ప్రజల జీవితకాలం సగటున 5.2 సంవత్సరాలు తగ్గుతోందని నివేదిక వెల్లడించింది. 2009 నుండి 2019 వరకు ప్రతి ఏడాదికి 15 లక్షల మరణాలు PM2.5 కాలుష్య ప్రభావంతో సంభవించాయని ఓ పత్రిక అధ్యయనంలో పేర్కొంది. వాహనాల ఎమిషన్లు, పరిశ్రమల పొగలు, చెరకు లేదా గడ్డి దహనం వంటి అంశాలు PM2.5 స్థాయిలను పెంచుతున్నాయని నివేదిక చెబుతోంది.

## మళ్లీ యూపీఐ చార్జీల చెల్లింపులపై ఛార్జీల భారం?

**మర్చెంట్ చార్జీలు తీసుకురావాలని చూస్తున్న కేంద్రం**




**మార్చ్ 11(ప్రజాక్షేత్రం), నేషనల్ బ్యూరో:** టీ తాగి రూ.10 చెల్లించాలన్నా.. యూపీఐ ఆధారిత డిజిటల్ చెల్లింపులు చేస్తున్నారు. ఇలాంటి యూపీఐ, రూపే డెబిట్ కార్డులతో చేసే లావాదేవీల పై వ్యాపారులపై ఎలాంటి ఛార్జీల భారం లేదు. త్వరలోనే ఈ లావాదేవీలపైనా మర్చెంట్ ఛార్జీల ను విధించాలని కేంద్రం యోచిస్తున్నట్లు సమాచారం. విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. రానున్న రోజుల్లో పెద్ద వ్యాపారులు యూపీఐ ఆధారిత చెల్లింపులకు ఛార్జీలు చెల్లించే అంశాన్ని కేంద్రం పరిశీలిస్తోందని సదరు కథనాలు పేర్కొన్నాయి. వార్షిక ఆదాయం రూ. 40 లక్షలపైన ఉండే వ్యాపారులకు యూపీఐ చెల్లింపులపై మర్చెంట్ డిస్కౌంట్ రేట్ ను తిరిగి తీసుకురావాలని ప్రతిపాదిస్తూ బ్యాంకింగ్ ఇండస్ట్రీ ప్రతినిధులు ఇటీవల కేంద్రానికి అధికారిక ప్రతిపాదన పంపారు. దీనిపై కేంద్రం సానుకూలంగా స్పందించిందని ఓ బ్యాంకర్ వెల్లడించినట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి.

## కుత్బుల్లాపూర్ లో భారీ అగ్ని ప్రమాదం

**ప్లాస్టిక్ ట్రే గోదాంలో మంటలు**



**మార్చ్ 11(ప్రజాక్షేత్రం), తెలంగాణ బ్యూరో:** హైదరాబాద్ కుత్బుల్లాపూర్‌లోని సుభాష్‌నగర్‌లో స్థానిక ప్లాస్టిక్ ట్రే గోదాంలో మంటలు చెలరేగాయి. మంటలు ఎగసిపడటంతో దట్టంగా పొగ అలుముకుంది. దీంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ఘటనపై సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది.. ఫైరింజిన్లతో మంటలను అదుపు చేశారు. భారీగా ఎగిసిపడిన మంటలతో ఆ ప్రాంతం మొత్తం పూర్తిగా పొగబారిపోయింది.

## సుంకాల తగ్గింపుపై అమెరికాకు క్లారిటీ ఇచ్చిన భారత్

**అమెరికాకు ఎలాంటి హామీ ఇవ్వలేదని వెల్లడి**



**మార్చ్ 11(ప్రజాక్షేత్రం), నేషనల్ బ్యూరో:** అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టాక డొనాల్డ్ ట్రంప్ దూకుడుగా వ్యవహరిస్తున్నారు. అక్రమ వలసలపై కఠిన నిర్ణయం తీసుకున్నారు. అనంతరం భారీగా సుంకాలు పెంచేశారు. వాణిజ్య యుద్ధం ప్రకటించడంతో స్నేహితులు కూడా శత్రువులుగా మారిపోయే పరిస్తితి ఏర్పడింది. భారత్ విధించినట్లుగానే.. తాము కూడా సుంకాలు విధిస్తున్నట్లు ట్రంప్ తెలిపారు. ఇటీవల ప్రధాని మోడీ అమెరికాలో పర్యటించినప్పుడు కూడా ట్రంప్ అదే ప్రకటన చేశారు. వచ్చే నెల నుంచి భారతదేశంతో సహా అనేక దేశాలపై పరస్పర సుంకాలు ఉంటాయని ట్రంప్ ప్రకటించారు. అయితే తాజాగా ట్రంప్ మాట్లాడుతూ.. అమెరికాపై సుంకాల తగ్గింపునకు భారత్ అంగీకరించిందని ట్రంప్ తెలిపారు. ట్రంప్ వ్యాఖ్యలపై మంగళవారం భారత ప్రభుత్వం స్పందించింది. సుంకాల తగ్గింపునకు అమెరికాకు ఎలాంటి హామీ ఇవ్వలేదని వెల్లడించింది. ఈ మేరకు పార్లమెంట్ ప్యానెల్‌కు కేంద్ర ప్రభుత్వం తెలిపింది.

# కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సాయం

- డీఎస్పీ చేతుల మీదుగా రూ. 1.లక్షా 10వేల అందజేత
- కుటుంబానికి అభయమిచ్చిన పోలీసులు

**తాండూరు మార్చి 11(ప్రజాక్షేత్రం):**

విధి నిర్వహణలో కఠినంగా వ్యవహరించే పోలీసులంటే.. కర్కశ గుణం గలవారు అన్న భావనే చాలా మందిలో గూడుకట్టుకొని ఉంటుంది. కానీ.. వారు కూడా మనసున్న మారాజులేనని, దాతృత్వాన్ని చాటడంలో వారూ ముందుంటారని మరోసారి తాండూరు పోలీసులు నిరూపించారు. తమ శాఖలో పనిచేసి గుండెపోటుతో మృతి చెందిన కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక చేయూతను అందించి అందరి మనస్సులో సెల్యూట్ అందుకున్నారు. వివరాల్లోకి వెళితే.. వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణం వాల్మీకి నగర్ కు చెందిన కానిస్టేబుల్ కావలి రవీందర్ గత 6 మాసాల క్రితం గుండెపోటుతో మృతి చెందిన సంగతి తెలిసిందే. అతని కుటుంబానికి అండగా ఉంటామని ఇచ్చిన మాట మరువకుండా సాయం చేసేందుకు ముందుకు వచ్చారు. మంగళవారం తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి, రూరల్ సీఐ నగేష్లు ఎస్ఐలతో కలిసి కానిస్టేబుల్ కావలి రవీందర్ ఇంటికి వెళ్లి భార్య, పిల్లలను, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా డీఎస్పీ బాలకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ అధైర్య పడకండి, ఎల్లవేళలా అండగా ఉంటామని, భవిష్యత్తులో ఏ సమస్య ఎదురైనా కూడా అండగా పోలీస్ డిపార్ట్మెంట్ తోడుగా నిలుస్తుందని భరోసానిచ్చారు.


అనంతరం తాండూరు సబ్ డివిజన్ ఎస్ హెచ్ ఓ లు, పెద్దేముల్ పిఎస్ సిబ్బంది ఆధ్వర్యంలో కుటుంబానికి రూ. 1,10,000 నగదు ఆర్థిక సహాయాన్ని డీఎస్పీ బాలకృష్ణారెడ్డి, రూరల్ సీఐ నగేష్ చేతుల మీదుగా కానిస్టేబుల్ రవీందర్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాండూరు సబ్ డివిజన్ ఎస్సైలు గిరి, విట్టల్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, పెద్దేముల్ పోలీసు సిబ్బంది మాసయ్య, ముంతాజ్, పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.



# వైరా నియోజకవర్గానికి కోటా కంటే ఎక్కువ ఇళ్లు

**తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**ఖమ్మం,మార్చి 11(ప్రజాక్షేత్రం):**రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కో నియోజక వర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇళ్లు ఇస్తే... స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ విజ్ఞప్తి మేరకు గిరిజనులు ఎక్కువగా ఉన్న ఈ నియోజక వర్గానికి కోటా కంటే ఎక్కువ ఇళ్లు ఇస్తానని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.వైరా నియోజకవర్గ పర్యటనలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్,కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో అనంతరం పుణ్యపురం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు మంగళవారం స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాలను ఉద్దేశించి మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.... గత ప్రభుత్వం చేసిన అప్పులను ప్రతి నెలా రూ.6,500కోట్లు చొప్పున చెల్లిస్తూనే రాష్ట్ర ప్రజలకు కావాల్సిన అన్ని మౌలిక అవసరాలను తీరుస్తున్నామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ కాస్త ఆలస్యమైనా నెరవేరుస్తూ వస్తున్నామన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు, పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఉచిత విద్యుత్, రైతు భరోసా,రైతు రుణమాఫీతో పాటు దేశ చరిత్రలో ఒకే ఏడాదిలో 56వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ దేనన్నారు. ఈ వారం చివరిలోగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని నియోజకవర్గ గ్రామాల్లోని అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు. ఎవరూ అధైర్యపడొద్దని రాబోయే మూడు,నాలుగేళ్లల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పేదలందరికీ ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,సీపీ సునీల్ దత్,రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్,సూతగాని జైపాల్, గుమ్మా రోశయ్య, సీతారాములు, నర్సిరెడ్డి,గోసు మధు,వెంకట కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీలో మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి.

- ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ళ నరసింహ మాదిగ
- రెండో రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్షలు



**షాద్ నగర్ మార్చి 11(ప్రజాక్షేత్రం):**నిండు అసెంబ్లీలో మాదిగలకు ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నరసింహ మాదిగ డిమాండ్ చేశారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం అమలు తర్వాతే గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, ఉద్యోగా ఫలితాలు, నియాకాలు చెప్పట్టాలని డిమాండ్ తో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు షాద్ నగర్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన దీక్షలు చేపట్టడం జరిగింది. ఈ దీక్షలో ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ళ నరసింహ మాదిగ మాట్లాడుతూ "తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తి చేయకుండా గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, మరియు ఇతర ఉద్యోగ నియామకాల పరీక్ష ఫలితాలు విడుదల చేస్తూ మాదిగల జీవితాలతో చెలగాటం ఆడుతున్నా తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఆగస్టు 1 నాడు అత్యున్నత న్యాయ స్థానమైన సుప్రీం కోర్టు వర్గీకరణ ఇచ్చిన తీర్పును ఒకవైపు స్వాగతిస్తునే, వర్గీకరణ చట్టం అమలు తర్వాతే ప్రభుత్వ ఉద్యోగాలు నియామకాలు చేపడుతామని, అలాగే అదే సమయంలో పాత నోటిఫికేషన్లకు ఆర్డినెన్సు తీసుకొచ్చి మాదిగలకు న్యాయం చేస్తామని చెప్పి, అదే సమయంలో డా షమిం అక్తర్ ఆధ్వర్యంలో ఏక సభ్య కమిషన్ వేసి రిపోర్ట్ తెచ్చుకొని ఇంకా వర్గీకరణ చట్టాన్ని అమలు చెయ్యకుండా ప్రభుత్వ ఉద్యోగ ఫలితాలు విడుదల చెయ్యడమంటే ఈ రాష్ట్రంలో మాదిగలను లేకుండా చేసే కుట్రలు జరుగుతాయని తెలియచేయడం జరిగింది. సిఎం రేవంత్ రెడ్డికి రాజకీయ సమాధి కట్టే భాధ్యత మాదిగలది అని హెచ్చరించడం జరిగింది. రాబోయే రోజులలో సీఎం రేవంత్ రెడ్డి ని రాజకీయ శత్రువుగా మార్చుకొని యుద్ధం చేస్తామని హెచ్చరించరిస్తున్నం ఈ కార్యక్రమంలో చెన్నగాళ్ళ శ్రవణ్ కుమార్ మాదిగ ఎంఎస్పి నాయకులు నాగభూషణం మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జ్, ఎర్రోళ్ల సురేష్ మాదిగ ఎంఎస్ఎఫ్ తాలూకా నాయకులు, బొబ్బిలి పాండు మాదిగ ఎమ్మార్పీఎస్ తాలూకా నాయకులు, జాంగరి రమేష్ మదిగ, నర్కుంట మహేందర్ మాదిగ, ఎంక్కపల్లి సుదర్శన్ మాదిగ, సంగెం శ్రీనివాస మాదిగ, సురేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.




విశాఖ,మధురవాడ,మార్చి 11 (ప్రజాక్షేత్రం):విశాఖపట్నం మధురవాడ సాయిరాం ట్రేడర్స్ ముంచంగిపుట్టు వారణాసి నగేష్ మధురవాడ రేవలపాలెం S M మార్ట్ సాయి మహాలక్ష్మి ట్రేడర్స్ వారి ఆధ్వర్యంలో ముంచంగిపుట్టు, అరకు, పెద్దబయలు , అక్కడ పండించే రైతుల దగ్గర కొనుగోలు చేసి చింతపండు, పసుపు, అల్లం, నిత్యవసర వస్తువులు విశాఖపట్నం సమీపంలో నివసిస్తున్న నిరుపేద కుటుంబాలకు వారి ట్రేడ్స్ ద్వారా అతి తక్కువ రేట్ లో అందజేయడం జరిగింది. వారణాసి నగేష్ మాట్లాడుతూ గత కొద్ది కాలంగా ఈ మధురవాడ సమీపంలో నిరుపేద కుటుంబాలు మా సంస్థ సాయి మహాలక్ష్మి ట్రేడర్స్ ద్వారా అరకులో రైతుల సేకరించి వాళ్ళ ఇచ్చే ధర ప్రకారంగా ఇక్కడ పేద కుటుంబాలకి బాంబే కాలనీ ఆర్హెచ్ కాలనీ ఇక్కడ కే 1,కే 2,కే 3 కాలనీ గణేష్ నగర్ కాలనీ అలాగే విశాఖపట్నంలో ఎక్కడెక్కడ అయితే ఈ విధంగా కొద్దిగా ఇబ్బందికరంగా ఉన్నా నిరుపేద కుటుంబాలు వాళ్ళందరికీ కూడా అందుబాటు రేట్లు మా సంస్థ గిరిజనులు పండించినవి చింతపండు,పసుపు, అల్లం, ఇలాంటివి ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు.

# ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ గారిని కలసిన మైలవరం శాసనసభ్యులు కృష్ణప్రసాదు.

**పలు సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి.**

విజయవాడ, మార్చి 11(ప్రజాక్షేత్రం):ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీ ని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు మంగళవారం విజయవాడలో కలెక్టర్ వారి కార్యాలయంలో కలిశారు. మైలవరం నియోజకవర్గంలోని పలు సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ కి విజ్ఞప్తి చేశారు. ఆయా సమస్యల పరిష్కారానికి కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. త్వరలోనే వాటికి పరిష్కారం చూపుతామని పేర్కొన్నారు. ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.



# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



**పెద్దేముల్ మార్చి 11(ప్రజాక్షేత్రం)** నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని డిఈ భాను ప్రసాద్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. పెద్దేముల్, బషీరాబాద్, యాలాల్ మండలాలలోని 33 కేవిలో సాయంత్రం 4 గంటల నుంచి 6:00 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని డిఈ భానుప్రసాద్ వెల్లడించారు.ట్రాన్స్ కో పీడర్లో విద్యుత్ మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుంది స్పష్టం చేశారు. విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సంస్థకు సహకరించాలని కోరారు.

# ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అమలు పరిచాకే ఉద్యోగ నియమకలు చేపట్టాలి.

- తలకొండపల్లి మండల కేంద్రంలో రెండో రోజుకు చేరిన నిరసన రిలే నిరాహార దీక్ష
- పోతుగంటి కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి
- రెండో రోజు దీక్ష ప్రారంభించిన గట్టుప్పలపల్లి మాజీ సర్పంచ్ వెంకటయ్య యాదవ్నే



**లకొండపల్లి మార్చి 11(ప్రజాక్షేత్రం):** మంగళవారం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి కృష్ణ మాదిగ మాట్లాడుతూ తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చేంత వరకు గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, లతోపాటు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ మరియు అన్ని రకాల ఫలితాలను నిలిపి వేయాలని డిమాండ్ చేస్తూ రెండో రోజు రిలే నిరాహార దీక్షలు చేపట్టామన్నారు. మాదిగలకు అలాగే ఎస్సీ వర్గీకరణ కోరుకునే దళితులకు తీరని ద్రోహం చేస్తున్న రేవంత్ రెడ్డి సర్కారు ముమ్మాటికీ వాస్తవమని స్పష్టం అవుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పోతుగంటి శ్రీకాంత్ మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి తుడుం శ్రీను మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు, రామచంద్రయ్య మాదిగ, మాజీ రాష్ట్ర కార్యదర్శి, వి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు పెరుమండ్ల నారాయణ మాదిగ జాన్వెస్లీ మాదిగ, మల్లేష్ మాదిగ విజయ్ మాదిగ, భీముడు మాదిగ, కృష్ణయ్య, శరత్, శ్యామల కుమార, పాండు, జంగయ్య మాదిగ, భాస్కర్ మాదిగ, ఉపేందర్ మాదిగ, హనుమంతు మాదిగ, కుమార్ మాదిగ, వంశీ మాదిగ, రజనీకాంత్ మాదిగ, శ్రీశైలం మాదిగ, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హెచ్ఎండిఏ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి.

**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి జగదీష్.**



**చేవెళ్ల మార్చి 11(ప్రజాక్షేత్రం):** మంగళవారం హెచ్ఎండిఏ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని హెచ్ఎండిఏ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో డైరెక్టర్ ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి జగదీష్ మాట్లాడుతూ కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని ఈ ఎస్ ఐ, పి ఎఫ్ సౌకర్యం కల్పించాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఔటర్ రింగ్ రోడ్డు ప్రమాదంలో చనిపోయిన కార్మికుడు రాములు కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వం నుంచి వచ్చే ఎక్స్గ్రేషియా వెంటనే ఇవ్వాలని, కార్మికులందరికీ యూనిఫామ్స్, ప్రతినెల 5వ తారీఖు లోపు జీతభత్యాలు అకౌంట్ ద్వారా చెల్లించాలని, జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలని డైరెక్టర్ ని కోరడం జరిగింది. లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో నిరవధిక సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో సిఐటియు సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్, హెచ్ఎండిఏ సిఐటియు నాయకులు కుమార్, సహదేవ్, కృష్ణ, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్,ఏం ఎస్ పి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి**



**నల్గొండ,మార్చి 11(ప్రజాక్షేత్రం):**SC రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం వచ్చేంత వరకు గ్రూపు 1,గ్రూపు 2,గ్రూపు 3,లతో పాటు అన్ని రకాల ఉద్యోగ ఫలితాలను నిలుపుదల చేయాలి. నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మహాజన నేత పద్మశ్రీ మందకృష్ణమాదిగ గారి పిలుపుమేరకు ఎమ్మార్పీఎస్,ఎంఎస్పీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు.సామాజిక ఉద్యమ నమస్కారాలతో బోడ సునీల్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉమ్మడి నల్గొండ జిల్లా కోఆర్డినేటర్.

# చట్టం వచ్చేంతవరకూ అన్ని గ్రూప్ పరీక్షల ఫలితాలు నిలిపివేయాలి.

- ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన.
- వికారాబాద్ జిల్లా నాయకులు గుట్టకింద రవి కుమార్ మాదిగ, మండల ఇన్చార్జి చిట్టిగిద్ద కిష్టయ్య .



**నవాబు పేట మార్చి 11(ప్రజాక్షేత్రం):**ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ చట్టం వచ్చేంతవరకూ అన్ని గ్రూపు పరీక్షల ఫలితాలను నిలిపివేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు మండల ఇన్చార్జి చిటిగిద్ద కిష్టయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దాసరి సుధాకర్ మాదిగ, డిమాండ్ చేశారు. మంగళవారం నవాబుపేట మండలం ఎమ్మార్వో కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని రకాల గ్రూప్ పరీక్షల ఫలితాలను నిలిపివేయాలని, ఏబీసీడీ వర్గీకరణ తర్వాత విడుదల చేయాలని కోరారు. ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా నాయకులు గుట్టకింది రవి కుమార్ మాదిగ వారి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామచంద్రయ్య, బద్రి మాదిగ, రత్నం మాదిగ, అంజయ్య, దేవయ్య మాదిగ, నర్సింగ్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీ మరియు ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీఓ శ్రీధర్ స్వామి

**ఖమ్మం,మార్చి 11(ప్రజాక్షేత్రం):**

ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం పండ్రేగుపల్లి తదితర గ్రామాల్లో నర్సరీ మరియు పశువుల షెడ్ ను ఉపాధి హామీ పనులను సామాజిక తనిఖీలో భాగంగా ఎంపీడీఓ శ్రీధర్ స్వామి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్ లకు పలు సూచనలు చేశారు అనంతరం ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులపై సమీక్ష నిర్వహించి,పనుల్లో లోపాలు లేకుండా పగడ్బందీగా నిర్వహించాలని తెలిపారు.అలాగే ఉపాధి హామీ కూలీల హాజరు, చెల్లించిన నగదు లెక్కలను పరిశీలించారు.ఉపాధి కూలీలు ఎక్కువగా హాజరయ్యేలా చూడాలని అన్నారు అలాగే ప్రతి ఒక మొక్క బ్రతికేలా చర్యలు తీసుకోవాలని నాణ్యమైన మట్టిని వాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయితీల సెక్రటరీలు,ఫీల్డ్ అసిస్టెంట్లు ,గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# చీకటి తెరల్ని చీల్చే దీపం విద్య

- విధ్యతో విజ్ఞానం-సాధన తో నైపుణ్యం
- పరీక్ష పరికరాల ఉచిత పంపిణీ లో విమ్స్ డైరెక్టర్ కె.రాంబాబు



**విశాఖపట్నం,మార్చి 11(ప్రజాక్షేత్రం):**విద్య చీకటి తెరలని చీల్చే దీపమని విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కే.రాంబాబు పేర్కొన్నారు. విప్పర్తి రామం కామేశ్వరి ఆత్మీయ సేవా ఫౌండేషన్ విశ్వ చిత్ర కళ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం విజెఎఫ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన జర్నలిస్టుల పిల్లల పరీక్షా పరికరాల ఉచిత పంపిణీ కార్యక్రమంలో డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ విద్య ఊహించని విజ్ఞానాన్ని, సాధన సత్ ఫలితాలిచ్చే నైపుణ్యాన్నీ అందిస్తుందాన్నారు.ఆందోళన చెందకుండా ఆలోచనతో రాసే పరీక్షలు చక్కని ఫలితాలను ఇస్తాయన్నారు. కళావేదిక గౌరవ అధ్యక్షులు కమల్ బైడ్ మాట్లాడుతూ సృజనత్మక ధోరణి, ధైర్యం చదువు తోనే సాధ్యం అన్నారు.ఇంచార్జి డి టి సి ఆర్. సి హెచ్ శ్రీనివాస్ రావు, ఆర్ టి ఒ ఎం.బుచ్చి రాజు,సింహాచలం దేవస్థానం ధర్మ కర్త ల మండలి మాజీ సభ్యులు, జాతీయ జర్నలిస్ట్స్ సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, వాకర్స్ ఇంటర్నేషనల్ పూర్వ అధ్యక్షులు కమల్ బెయిడ్ లు మాట్లాడుతూ నిత్యం సమాజాన్ని జాగృతి పరిచే వార్తలు అందించే జర్నలిస్ట్ పిల్లలు పట్టుదలతో ఉన్నత చదువులు చదువుతూ దేశ, విదేశాల్లో పేరు ప్రఖ్యతలు సంపాదిస్తున్నారన్నారు. ఇటువంటి వారికీ ప్రోత్సాహకాలను, సత్కార్యాలను తాము చేశామన్నారు.విప్పర్తి రామం కామేశ్వరి ఆత్మీయ సేవ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు వి. శ్రీనివాస జగన్మోహన్ మాట్లాడుతూ ప్రతి ఏటా పరీక్షల సమయంలో జర్నలిస్ట్ పిల్లలకు ఉచితంగా కిట్స్, అవసరమైన ప్రత్యేక శిక్షణ అందిస్తామన్నారు.

# అన్నం సేవా ఫౌండేషన్ లో అన్నదాన కార్యక్రమం.

**అన్నం పరబ్రహ్మా స్వరూపిణి**



**ఖమ్మం,మార్చి 11(ప్రజాక్షేత్రం):** చి.కడవెండి శ్రీ చక్రధర్ చి.ల.సౌ.హాసిక ల వివాహ మహోత్సవం సందర్భంగా మంగళవారం రోజు డాక్టర్ అన్నం సేవా ఫౌండేషన్ అనాధల ఆశ్రమంలో ఉన్న 250 మందికి మూడు పూటలు ఉదయం , మధ్యాహ్నం,రాత్రి స్వయంగా ఇంటి దగ్గర వండి పెళ్లి భోజనం [విందు] తెచ్చి అందరికీ స్వయంగా వడ్డించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ అన్నం శ్రీనివాసరావు , శబరి , ప్రముఖ సామాజికవేత్త కడవెండి వేణుగోపాల్ ,అరుణకుమారి , నూనె.శశి కుమార్,జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

# వరిలో ఆశిస్తున్న కంకి నల్లి, మానుపండు తెగులు నివారణ పై రైతులకు అవగాహన:మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు స్వర్ణ విజయ చంద్ర

**ఖమ్మం,మార్చి 11(ప్రజాక్షేత్రం):**

ప్రస్తుతం వరిలో ఆశిస్తున్న కంకి నల్లి, మానుపండు తెగులు గుర్తింపు వాటి నివారణ చర్యలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు స్వర్ణ విజయ చంద్ర మంగళవారం మాధాపురం రైతువేదిక లో రైతులకు చెప్పడం జరిగింది.కంకి నల్లి ఇవి ఆశించిన ఆకులపై పసుపు వర్ణపు చారలు ఏర్పడి క్రమేపి ఆకు తొడిమల లోపల, ఆకు ఈనెలపై మరియు ఆకు తొడిమలపై నల్లటిమచ్చలు ఏర్పడతాయి.గింజలపై నల్లటి మచ్చలు ఏర్పడి పాలుపోసుకోక తాలు గింజలుగా అవుతాయని. పురుగు నష్ట లక్షణాలు గుర్తించిన వెంటనే 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి అలాగే మానుపండు తెగులు వచ్చే అవకాశం ఉన్నందునమను పండు తెగులు పుష్పించే దశలో ఆశిస్తుంది. అండాశయంలో శిలీంధ్రం పెరుగుదల వల్ల పసుపు పచ్చరంగు ముద్దగా అభివృద్ధి చెంది, ఆకుపచ్చరంగు లోకి మారి చివరకు నల్లబడిపోతుంది. గింజ స్థానంలో శిలీంధ్ర బీజ సముదాయం ఏర్పడు ను మాను పండు తెగులు ఎక్కువగా పొట్ట దశ మరియు పూత దశలో గాలిలో ఎక్కువ తేమ శాతం ఉన్న,మంచు లేదా మబ్బులతో కూడిన వర్షపు జల్లులు తెగులు సోకడానికి అనుకూలం.పొట్ట దశలో మరియు వెన్నులు పైకి వచ్చు దశలో సాయం కాలపు సమయాల్లో పిచికారి చేయాలి. అలాగే వివిధ సస్యరక్షణ చర్యలను రైతులకు వివరించడం జరిగింది ఆయిల్



పామ్ సాగు వల్ల లాభాల గురించి రైతులకు వివరించడం జరిగింది. ఎన్ఎస్పి నీళ్లు రాకుండా ఏమైనా ఇబ్బందులు ఉంటే రైతులు తెలియజేయాలని రైతులకు సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వేణు యాదవ్ ముదిగొండ మండల వ్యవసాయ విస్తరణ అధికారులు, రఘు, మౌనిక, నాగుల్ మీరా, హిందూ భవాని, లిఖిత, పవన్ కళ్యాణ్ రమేష్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఆలూర్ మండల అభివృద్ధి పనులకు ప్రొసీడింగ్‌ల పంపిణీ

**నిజామాబాద్,మార్చి 11(ప్రజాక్షేత్రం):** ఆలూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు.మండలంలో ని గ్రామాలకు సంబంధించిన ఎస్,డి,ఎఫ్,సి ఆర్ ఆర్ నిధుల ప్రొసీడింగ్స్ కాపీలు పార్టీ గ్రామస్థాయి నాయకులకు కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజక వర్గ ఇన్చార్జి పొద్దుటూరి వినయ్ రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అభివృద్ధి పనులకు నిధులు సమకూరుతున్నాయి అని తెలిపారు.ఆలూరు గ్రామనికి 93 లక్షల నిధుల ప్రాసెస్డింగ్ కాఫీ అందజేశారు.జిల్లా పరిషత్ పాఠశాలలో అదనపు గదుల నిర్మాణానికి 25లక్షలు,మల్లయ్య దగ్గర రేకుల షెడ్డు నిర్మాణానికి 4లక్షలు,శివ లింగయ్య షెడ్డు నిర్మాణానికి 4లక్షలు,మహిళ సంగం నిర్మాణానికి 20 లక్షలు,సీసీ రోడ్ల నిర్మాణానికి 40 లక్షలు నిధుల విడుదలయ్యాయి. అలాగే ఆలూరు మండలం పలు గ్రామాలకు కూడా అనేక కార్యక్రమాలకు నిధులను విడుదల చేశామని అన్నారు.ముఖ్య నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని,రాబోయే ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని నాయకులను కోరారు. గ్రామ సమస్యల పరిష్కారానికి అవసరమైన నిధులు అందించేందుకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు.ఆర్మూర్ నియోజకవర్గానికి నిధుల మంజూరులో మంత్రి జూపల్లి కృష్ణారావు, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మాజీ మంత్రి ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి కృషి చేశారని పేర్కొన్నారు.ఆలూర్ మండలాల గ్రామాల నుండి వినయ్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్కెర విజయ్, గుత్ప సర్పంచ్ చిన్నయ్య, దేగాం శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎమ్మార్పీఎస్, ఏం ఎస్ పి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి**

**నల్గొండ, మార్చి 11(ప్రజాక్షేత్రం):** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం వచ్చేంత వరకు గ్రూపు 1,గ్రూపు 2,గ్రూపు 3,లతో పాటు అన్ని రకాల ఉద్యోగ ఫలితాలను నిలుపుదల చేయాలి. నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మహాజన నేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు సామాజిక ఉద్యమ నమస్కారాలతో బోడ సునీల్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉమ్మడి నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.



# నివాళులు అర్పించిన మంత్రి పొంగులేటి.

**ఖమ్మం,మార్చి 11(ప్రజాక్షేత్రం):** ముదిగొండ మండలం మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్ నీ సతీమణి నాగమణి ని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుని ప్రార్థిస్తూ వారి కుటుంబాన్ని అండగా ఉంటానని చెప్పిన రాష్ట్ర రెవిన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవరపల్లి అనంతరెడ్డి జూలకంటి సంజీవరెడ్డి జూలకంటి వెంకట్ రెడ్డి వాకా వెంకటేష్‌రెడ్డి లంకల బ్రహ్మారెడ్డి ముహూర్తాల నాగార్జున రెడ్డి మేగడ శ్రీనివాసరావు మందరపు శ్రీనివాసరావు ఉట్టికుడు సైదులు వీరబాబు పంజాల రాజేష్ ఎస్ డి రఫీ బసవరాజు కోరుకొండ రాజు పాదర్తి రాంప్రసాద్ తోట మల్ల ఉదయరాజు జిల్లా శ్రీను కొడాలి వెంకటేశ్వర్లు జట్టు అశోక్ రవి కృష్ణ వల్లభి



మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు తాళ్ల శీను మాదాల యుగేందర్ సోమయ్య కట్టకూరి ఉమా రావు కొమ్ము ఉపేందర్ మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి,మంత్రుల చిత్రపటానికి పాలాభిషేకం.

- **రూ.లక్ష రుణమాఫీ పట్ల సర్వత్ర హర్షం**
- **స్థానిక ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి చేనేతలకు చేస్తున్న కృషి పట్ల కృతజ్ఞతలు**

**చండూరు, మార్చి11(ప్రజాక్షేత్రం):** చేనేతలకు లక్ష రూపాయలు రుణ మాఫీ చేస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసిన సందర్భంగా మంగళవారం చేనేత పరిరక్షణ సేవా సమితి (సిపిఎస్) ఆధ్వర్యంలో చండూరు మున్సిపల్ చౌరస్తాలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి,సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,తుమ్మల నాగేశ్వరరావుల చిత్రపటాలకు పాలాభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ చేనేతల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళుతుందని తెలిపారు.ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఎప్పటికప్పుడు కృషి చేస్తూ కార్మికులకు అండగా నిలుస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులోనూ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.అనంతరం అందరూ కలిసి పాలాభిషేకం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈఆ కార్యక్రమంలో సహకార సంఘం ప్రధాన కార్యదర్శి కర్నాటి శ్రీనివాసులు,సిపిఎస్ నాయకులు రాపోలు జగదీష్, కార్మిక సంఘం ఉపాధ్యక్షులు జూలూరు వెంకటేశం,బొల్ల వెంకటేశం,చిట్టిపోల్ వెంకటేశం, కోశాధికారి వర్కాల విజయ్, రాపోలు జగదీష్,ప్రధాన కార్యదర్శి దూస గణేశ్, ప్రచార కార్యదర్శి సంగెప్ మల్లేష్, సంగెపు గణపతి, యువజన సంఘం అధ్యక్షుడు గంజి గంగాధర్,గంజి అశోక్, శ్రీకాంత్, రావిరాల రాజు, శివరాజు,ఏషాల మహేష్, తిరందాస్ ఆంజనేయులు, ఏలే సుధాకర్, నందు, వీరేశం ,సత్తయ్య, శ్రీనాథ్ రాఘవేంద్ర, రవి,పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# "యువత పోరు" పోస్టర్ ను ఆవిష్కరించిన మైలవరం నియోజకవర్గ వై.యస్.ఆర్.సి.పి నాయకులు.

**ఇబ్రహీంపట్నం మార్చి 11(ప్రజాక్షేత్రం):** పార్టీ అధ్యక్షులు మరియు మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన రెడ్డి ఆదేశం మేరకు ఇబ్రహీంపట్నం లోని మాజీ మంత్రివర్యులు శ్రీ జోగి రమేష్ నివాసం లో జరిగిన "యువత పోరు" పోస్టరు ఆవిష్కరన కార్యక్రమంలో పాల్గొన్న మైలవరం నియోజకవర్గ వైసీపీ నాయకులు ఈ సందర్భంగా విద్యార్థులు, నిరుద్యోగుల పక్షాన నిలుస్తూ ఈనెల 12వ తేదీన ఉదయం 10:00 గం,లకు యన్.టి.ఆర్ జిల్లా విజయవాడ నగరం లోని రమా క్లాత్ షోరూం విజయవాడ కోర్టు రోడ్ న నుంచి 'యువత పోరు' ర్యాలీగా కలెక్టర్ కార్యాలయం చేరుకున్న అనంతరం జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేయు కార్యక్రమం జరుగును. కూటమి ప్రభుత్వంలో మోసపోతున్న విద్యార్థులు, యువతకు తోడుగా వైఎస్ఆర్సీపీ నిలుస్తుంది. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ ప్రభుత్వం చేస్తున్న మోసంపై గళం విప్పుదాం రాష్ట్రంలో టీడీపీ, బీజేపీ, జనసేన కలిసి కూటమి ప్రభుత్వం ఏర్పడి 9 నెలలైంది. ఇప్పటి వరకు ఒక్క హామీని కూడా అమలు చేయలేదు.



# నేలకొండపల్లి మండలంలో పర్యటించిన తెలంగాణ రెవెన్యూ,గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.

**ఖమ్మం,మార్చి 11(ప్రజాక్షేత్రం):** పేదవారి ప్రభుత్వం కావాలని తెలంగాణ రాష్ట్రం లో ఇందిరమ్మ ప్రభుత్వం తీసుకొచ్చారు. గత ప్రభుత్వం చేయలేని కార్యక్రమాలు ఈ ప్రభుత్వం చేసింది.. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాటిలో కొన్నింటిని అమలు చేసాం ధనిక రాష్ట్రాన్ని పది సంవత్సరాలు పాలించిన వారు 7 లక్షల కోట్లు దోచుకుని దాచుకున్నారు.. గత ప్రభుత్వం చేసిన అప్పుకు ప్రతి నెలా 6,500 కోట్లు వడ్డీ కడుతుంది ఈ ప్రభుత్వం రాబోయే పది పదిహేను రోజుల్లోనే ప్రతి ఎకరాకు రైతు భరోసా ఇస్తాం గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇళ్ల ఆశ చూపి ఓట్లేయించుకుంది.. అవి మొండి గోడలు గానే మిగిలాయి.. వాటిని మేము పూర్తి చేసి పేదలకు అందిస్తున్నమ్.. పేదవారికి ఇందిరమ్మ ఇళ్ళు ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం... ప్రతి గ్రామానికి వారం రోజుల్లో మొదటి విడత ఇళ్లు ఇవ్వబోతున్నాం.. అనర్హులకు ఇళ్ళు ఇస్తే వాటిని క్యాన్సిల్ చేస్తాం అర్హులైన వారందరికీ కొద్ది రోజుల్లోనే రేషన్ కార్డులు ఇస్తాం... రైతు బోనస్ రైతులందరికీ వారం రోజుల్లో ఇస్తాం గత ప్రభుత్వం కోళ్ల పారాల్లో రెసిడెన్షియల్ స్కూల్స్ పెట్టారు మేము 200 కోట్ల తో నియోజకవర్గానికి ఒక ఇంటర్నేషనల్ స్కూల్ కట్టబోతున్నాం ఇది మాటల ప్రభుత్వం కాదు...చేతల ప్రభుత్వం.. ఇచ్చిన ప్రతి హామీని చిత్త శుద్ధితో నెరవేరుస్తాం.



# ఏలూరు జిల్లా ప్రభుత్వ ప్రత్యేక అధికారి గా నియమించిన అమ్రపాలి ని హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపిన:శాసన సభ్యులు రోషన్ కుమార్.

**ఏలూరు మార్చి 11(ప్రజాక్షేత్రం-):** ప్రభుత్వ కార్యక్రమాల పర్యవేక్షణ మరియు ప్రజలకు మెరుగైన సేవలను అందించడనికి ప్రత్యేక అధికారిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మన ఏలూరు జిల్లాకు ఐఎఎస్ ఆమ్రపాలి ని నియమించడం పట్ల వారికి ప్రత్యేకమైన హృదయపూర్వక కృతజ్ఞతలు మరియు ఆమ్రపాలి వారికి సుస్వాగతం మరియు శుభ కాంక్షలు.



# బోడంగిపర్తి గ్రామానికి చిట్యాలనుండి దేవరకొండ వరకు బస్సు సౌకర్యం కల్పించాలి:సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

**నల్గొండ,మార్చి 11(ప్రజాక్షేత్రం):** బోడంగిపర్తి గ్రామానికి చిట్యాల నుండి దేవరకొండ వరకు బస్సు సౌకర్యం కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుబండ శ్రీశైలం అన్నారు. మంగళవారంచండూరు మండల పరిధిలోనిబోడంగి పర్తి గ్రామంలో సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ, దేవరకొండ నుండి , ఉదయం 5 గంటలకు బయలుదేరి వయా చండూరు మీదుగా బోడంగపర్తి గ్రామానికి ఏడు గంటలకు చేరుకుని చిట్యాలకు పోయే విధంగా మళ్లీ సాయంత్రం చిట్యాల నుండి బయలుదేరి బోడంగి పర్తి గ్రామానికి మూడు గంటలకు చేరుకుని మళ్లీ దేవరకొండ పోయే విధంగా బస్సు సౌకర్యం కల్పించాలని ఆయన అన్నారు. . ఈ గ్రామంలో రేషన్ కార్డుల కోసం 500 పైగా దరఖాస్తు చేసుకున్నారని, ఇందిరమ్మ ఇండ్ల కోసం సుమారు 600 మంది, కొత్త పింఛన్ల కోసం 200 మంది దరఖాస్తు చేసుకున్నట్లు తెలుస్తుందనిఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం తప్ప మిగతావి ఏవి అమలు చేయలేదని ఆయన అన్నారు. వేసవి వస్తుండడంతో గ్రామంలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండాఅధికారులు చూడాలని, ఇంకా అనేకమంది పేదలు రేషన్ కార్డుల కోసం, ఇందిరమ్మ ఇండ్ల కోసం, పింఛన్ల కోసం ఎప్పుడు వస్తాయని ఆశతో ఎదురుచూస్తున్నారని ఆయన అన్నారు. రైతాంగానికి నేటికీ సక్రమంగా రుణమాఫీ కాక, రైతు భరోసా రాక, సన్నధాన్యానికి బోనస్ ఇవ్వక రైతులు ఇబ్బందులు పడుతున్నారనిఆయనఅన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి చిట్యాల నుండి వయా మునుగోడు,బోడంగిపర్తి చండూరు, నాంపల్లిదేవరకొండకు పోయే విధంగామళ్లీ సాయంత్రం ఇదే విధంగాఈ గ్రామాల మీదుగా దేవరకొండ నుండి చిట్యాలకు బస్సు సౌకర్యం కల్పించాలనిఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరుబాట కార్యక్రమంలోప్రజలు బాధలు పంచుకుంటున్నారని,ప్రజా సమస్యలను పరిష్కరించని యెడల ప్రజలను సమీకరించి ప్రజా ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోసిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ, సిపిఎం సీనియర్ నాయకులుచిట్టిమల్ల లింగయ్య,వెంకటేశం,రైతు సంఘం మండల కార్యదర్శి ఈరటి వెంకటయ్య, బోడంగిపర్తి గ్రామ శాఖ కార్యదర్శిగౌసియా బేగం, యాదయ్య,నరసింహ, గ్రామ ప్రజలుముత్తయ్య, శంకర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సాధికారతతోనే సమాజం అభివృద్ధి కస్తూరి ఫౌండేషన్

**చండూరు,మార్చి 11(ప్రజాక్షేత్రం):** చండూర్ మండలం లోమంగళ వారం రోజు మండలం లోని పుల్లెంల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాల ఆవరణ లో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీ కూపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీచరణ్ సహకారంతో "అంతర్జాతీయ మహిళా దినోత్సవం" సందర్భంగా పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయ మాతృమూర్తులను ఘనంగా సన్మానించడమైనది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కస్తూరి ఫౌండేషన్ సభ్యులు శ్రీ పిన్నింటి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు లేనిదే సమాజం లేదని ,మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారన్నారు.సృష్టికి ఆధారం మహిళ,సహనానికి మారుపేరు మహిళ. అలాంటి మహిళామణులకు గౌరవమిస్తే.. మీ మాతృమూర్తిని పూజించినట్లే అవుతుంది. అన్ని రంగాల్లో అన్నీ తానై దూసుకుపోతున్న మహిళలకు మనవంతుగా చేయూతనిద్దామని అన్నారు.'యత్ర నార్యస్తు పూజ్యంతే, రమంతే తత్ర దేవతాః' అని మన సంస్కృతి చెబుతుంది.ఎక్కడైతే స్త్రీలు గౌరవింపబడతారో అక్కడ దేవతలు కొలువుంటారన్నారు.స్త్రీ సాధికారత కోసం నినదించిన తొలి మహిళ స్త్రీ విద్య కోసం తన జీవితాన్ని ధారపోసిన త్యాగశీలిమహిళాలోకాన్ని తట్టిలేపిన ధీశాలి సామాజిక అసమానతలపై పోరాడిన సహృదయ శీలి భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు ,రచయిత్రి సావిత్రిబాయి పూలే ని గుర్తు చేశారు .ఈ కార్యక్రమంలో పాల్గొన్న కస్తూరి ఫౌండేషన్ సభ్యులు శ్రీ ఇరిగి శివ ,శ్రీ ముక్కాముల రాజు ,శ్రీ ముక్కాముల సైదులు, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీ రాపోలు లక్ష్మీనారాయణ,పాఠశాల మహిళా ఉపాధ్యాయులు శ్రీమతి హైమావతి,శ్రీమతి కూపి రెడ్డి సువర్ణ ,శ్రీమతి సునీత,శ్రీమతి సుగుణ,శ్రీమతి లక్ష్మీ ,శ్రీమతి స్వప్న,శ్రీమతి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# మాగంటి మురళీమోహన్ నివాసానికి మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే బడేటి చంటి

**ఏలూరు మార్చి 11(ప్రజా క్షేత్రం):** చాటపర్రు గ్రామంలో మంగళవారం మాజీ పార్లమెంట్ సభ్యులు మాగంటి మురళీమోహన్ నివారి వాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసిన ఏలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) కొన్ని విషయాలపై చర్చించారు.



# ఎస్సీ వర్గీకరణ పదకొండు శాతం అమలు పరిచే వరకు ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలి: మొయినాబాద్ మండల మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు కొండిగరి మహేందర్

**మొయినాబాద్,మార్చి 11 (ప్రజాక్షేత్రం):**

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి అమలు చేసే వరకు అన్ని ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలి. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన, వర్గీకరణ ఉద్యోగ నియమకాలు చేపడతామని భర్తీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా మాట ఇచ్చినసంగతి అందరికీ తెలిసిందే, మాట నిలబెట్టుకోకుంటే తన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయ్యాలి. గ్రూప్ 1,గ్రూప్ 2 తో పాటు ఇతర ఉద్యోగ నియామక ఫలితాలను ఈనెల 19వ తారీఖు వరకు విడుదల చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. దానివల్ల దళిత కులాలు నష్టపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు ఈ నెల 12న శాసనసభ సమావేశాల్లో వర్గీకరణకు చట్టబద్ధత తీసుకొస్తామని సీఎం చెప్పారని ఆ ప్రక్రియ పూర్తికాకుండానే ఉద్యోగాల భర్తీని ఎందుకు చేపడుతున్నారని ప్రశ్నించారు, వర్గీకరణ చట్టబద్ధత కానీ పక్షంలో ఏలాంటి ఉద్యోగ నియామకాలు చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వానికి మాదిగల నిరసన సెగ తగులుతదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి. త్వరలో జరగబోయే మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలల ఒత్తిడికి తలోగ్గి ఇచ్చిన మాట కూడా నిలబెట్టుకొని ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి వ్యవహార శైలి ఉన్నది.వెంటనే ఏబిసిడి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించిన తర్వాతనే ఉద్యోగ నియమకాలు చేపట్టాలి



లేదంటే రేవంత్ రెడ్డి రాజకీయ భవిష్యత్తు లేకుండా చేస్తాం. చట్టబద్ధత కల్పించేంతవరకు రిలే నిరాహార దీక్షలు కొనసాగుతూనే ఉంటాయి. మందకృష్ణ మాదిగ ఎలాంటి నిర్ణయం తీసుకున్న ముట్టడికైనా మాదిగలు అందరూ సంసిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంఎస్ప రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రావుగళ్ళ బాబు మాదిగ ,మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి ఎర్ర నవీన్ కుమార్ మాదిగ, ఎంఎస్పి మహేశ్వరం మండల అధ్యక్షులు ఎర్ర కృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ ,ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్ పి మండల ఉపాధ్యక్షులు నడికూడా అర్జున్ మాదిగ ,మంగళపల్లి సుమన్ మాదిగ ,అదిరాల స్వామి మాదిగ మహేశ్వరం మండలం ఉపాధ్యక్షులు ఆదిరాల అర్జున్ మాదిగ, ఎర్ర శేఖర్ మాదిగ,ఎర్ర యాదగిరి మాదిగ, మంద మహేష్ మాదిగ ఎమ్మెస్పీ సీనియర్ నాయకులు, ఆలేటి వినయ్ మాదిగ , రావు గళ్ళ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల కల్పనకు రూ.15.26 కోట్లు మంజూరు చేయండి

**కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ కు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి**



**ఏలూరు మార్చి 11 (ప్రజాపక్షం):**ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి, నూజివీడు ట్రిపుల్ ఐటిలో మౌలిక వసతుల కల్పనకు రూ.15.26 కోట్లు సిఎస్ఆర్ నిధులు మంజూరు చేయాలని కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ కు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు దిల్లీలోని శ్రమశక్తి భవన్లో కేంద్రమంత్రి మనోహర్ లాల్ ను ఎంపీ మహేష్ కుమార్ మంగళవారం కలిసి వినతి పత్రం అందజేశారు. చుట్టుపక్కల ఐదు జిల్లాల పరిధిలోని రోగులకు సేవలందిస్తున్న ఏలూరు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ (జిజిహెచ్)కు అత్యవసర వైద్య పరికరాలు సమకూర్చడం కోసం పవర్ గ్రిడ్ నుంచి సిఎస్ఆర్ నిధులు రూ.3.09 కోట్లు మంజూరు చేయాలని ఎంపీ మహేష్ కుమార్ కోరారు. ఇటీవల ఆసుపత్రిని సందర్శించిన సందర్భంగా రోగులు పలు సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చారని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి వీలుగా కీలకమైన వైద్య పరికరాలను కొనుగోలు చేయాల్సి ఉందని ఎంపీ మహేష్ కుమార్ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే నూజివీడు ట్రిపుల్ ఐటీలో అకడమిక్ లాబొరేటరీలను సమకూర్చడానికి ఎన్టిపిసి నుంచి సిఎస్ఆర్ నిధులు రూ.12.17 కోట్లు మంజూరు చేయాలని ఎంపీ మహేష్ కుమార్ కేంద్ర మంత్రికి విన్నవించారు. ప్రయోగశాలల్లో పరికరాలు లేకపోవడం, విశ్వవిద్యాలయం స్థాపన సమయంలో అందించిన పరికరాలు 90 శాతం వాడుకలో లేకపోవడంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదని ఎంపీ మహేష్ కుమార్ కేంద్ర మంత్రికి వివరించారు. కొత్త పరికరాలను సమకూర్చడం కోసం ఆయా విభాగాలకు విద్య, ఆరోగ్య సంరక్షణ, నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చే ఎన్టిపిసి నుంచి రూ.12.17 కోట్లు సిఎస్ఆర్ నిధులు మంజూరు చేయాలని ఎంపీ విన్నవించారు. తన విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి మనోహర్ లాల్ నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు.

# ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్ కు ఎస్సీ వర్గీకరణ వర్తించేలా చట్టం తేవాలి.



- **ఉద్యోగ నియామకాల్లో మాదిగలకు ద్రోహం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ రాజకీయ మూల్యం చెల్లించుకోక తప్పదు.**
- **ఇంచార్జి లు నూకల నాగేశ్వరావు మాదిగ, లంజపల్లి భద్రం మాదిగ.**

**ఖమ్మం,మార్చి 11(ప్రజాక్షేత్రం):**యం.యస్.పి మండల అధ్యక్షులు పడిశాల నాగేశ్వరావు మాదిగ,యం.ఆర్.పి. యస్ మండల అధ్యక్షులు బొడ్డు అనిల్ మాదిగ ల అధ్యక్షతన జరుగుతున్న దీక్షలో ముఖ్యఅతిది గా మండల ఇంచార్జీ నూకల నాగేశ్వరావు మాదిగ పాల్గొని మాట్లాడుతూ మార్చి 12 నుండి జరగబోయే శాసన సభ బడ్జెట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ చట్టం తీసుకొస్తామని ప్రకటించిన రేవంత్ రెడ్డి గతంలో ఇచ్చిన ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్ కు ఎస్సీ వర్గీకరణ వర్తించేలా చట్టానికి రూపకల్పన చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు ఉద్యోగ పరీక్షల ఫలితాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ మండల తహశిల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్ , ఎంఎస్పి, వి. హెచ్ పి యస్, యువసేన మండల కమిటీ అధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరిగింది.గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హాయం లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని రూపొందించి ( రేషనలైజేషన్ ఆఫ్ రిజర్వేషన్ అక్ట్ ,2000) , ఆ చట్టంలో గతంలో ఇచ్చిన ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్ కు వర్గీకరణ సూత్రం వర్తింపజేసేలా 4 వ నిబంధనను పొందుపరిచారు. దాని వల్ల ఆనాడు మాదిగ నిరుద్యోగులకు ఎంతో మేలు జరిగిందని అన్నారు. ఇప్పుడు ఆ చట్టాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలన చేసి తగిన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.గతంలో ఇచ్చిన నోటిఫికేషన్ లో వర్గీకరణ ప్రకారం ఉద్యోగ నియామకాలు చేపట్టడం సాధ్యం కాదని కొంతమంది చేస్తున్న దుష్ప్రచారం తప్పని అన్నారు .గతంలో చంద్రబాబు చూపెట్టిన నిజాయితీని నేడు రేవంత్ రెడ్డి చూపెట్టితే ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్ లో వర్గీకరణ అమలు జరుగుతుందని అన్నారు. 2004 కు ముందు వర్గీకరణ ప్రకారం ఉద్యోగ నోటిఫికేషన్లు రాగా సుప్రీం కోర్టు 2004లో వర్గీకరణ రద్దు చేసిందనే కారణంతో ఆ నోటిఫికేషన్లలో వర్గీకరణను.వర్తింపజేయకుండా ఉద్యోగ నియామకాలు చేపట్టలేదని అన్నారు. వర్గీకరణ వ్యతిరేక తీర్పును వేగంగా అమలు చేశారు.వర్గీకరణ అనుకూల తీర్పును అమలు చేయడానికి మాత్రం కొర్రీలు పెడుతున్నారని అన్నారు. అప్పుడు కాంగ్రెసే,ఇప్పుడు కాంగ్రెసే అధికారంలో ఉందని అన్నారు.ఎస్సీ ఉద్యోగాలను మాలలకు దోచిపెట్టడమే కాంగ్రెస్ విధానమని అన్నారు . ఒకవైపు ఎస్సీ వర్గీకరణ చట్టం వస్తుందని చెప్తూనే మరోవైపు చట్టం రాకముందే ఉద్యోగ పరీక్ష ఫలితాలు విడుదల చేయడం మాదిగలకు ద్రోహం చేయడమే అని అన్నారు. గ్రూప్ 1,2,3,హెచ్ డబ్ల్యూ ఓ ఎక్స్ టెన్షన్ ఆఫీసర్స్ మొదలగు అన్ని ఉద్యోగ ఫలితాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.మాలల కోసం మాదిగలకు అన్యాయం చేస్తున్న రేవంత్ ప్రభుత్వం తగిన రాజకీయ మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు. మాదిగలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని ఎదుర్కోవడానికి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దీక్షలు కొనసాగుతున్నాయని ,తరువాత శాంతియుతంగా ధర్నాలు , రాస్తారోకోలు,ఎంఆర్ఓ, కలెక్టర్ కార్యాలయల ముట్టడిలు చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల యం యస్ పి సీనియర్ నాయకులు యాంద్రాతి నాగరాజు మాదిగ, యువసేన మండల అధ్యక్షులు నారాపొంగు జాని మాదిగ, వి హెచ్ పి యస్ మండల అధ్యక్షులు గుంజులూరి రాంబాబు మాదిగ, మండల నాయకులు గుర్రం రాము మాదిగ, నారాపొంగు కిరణ్ మాదిగ, బంక నాగేశ్వరావు మాదిగ, ఇరుకు కొరివి, గుర్రం సంగయ్య, బొడ్డు రామారావు, పందిరి అరవింద్ మాదిగ,జొన్నలగడ్డ సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చని ప్రభుత్వాలు హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేసిన పి ఆర్ టి యు వర్కింగ్ ప్రెసిడెంట్ కెబీ సింహాచలం



**అల్లూరి జిల్లా,హుకుంపేట, మార్చి 11 (ప్రజాక్షేత్రం-):**అల్లూరి జిల్లా పి ఆర్ టి యు టీచర్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేబీ సింహాచలం నేడు పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రకటన ద్వారా ఆయన మాట్లాడుతూ నేడు ఉపాధ్యాయుల పరిస్థితి చాలా దయానయ స్థితిలో ఉందని దీనికి గల కారణం నేడు పాలిస్తున్న ప్రభుత్వాలేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఉపాధ్యాయులకు అది చేస్తాం ఇది చేస్తాం అని అనేక హామీలు కురిపించి అధికారంలోకి రాగానే హామీలు మాట దేవుడెరుగు ఉపాధ్యాయులు ఉన్నారా అనే తీరు వ్యవహరించడంతో నేటి అధికార కూటమి ప్రభుత్వంకి మద్దతు తెలుపుతూ అధికారంలోకి వచ్చేందుకు కీలక పాత్ర పోషించిన విషయం అందరికీ తెలిసిందే, కానీ నేటి అధికార ప్రభుత్వం కూడా అధికారంలోకి రాగానే ఉపాధ్యాయులపై వివక్షత చూపించడం చాలా బాధాకరమైన విషయమని శివరాత్రి సంక్రాంతి పోయింది కనీసం ఉగాది నాటికైనా ఉపాధ్యాయులకు రావాల్సిన డి. ఏ లు, బకాయిలు చెల్లిస్తారని కోటి ఆశలతో ఎదురుచూస్తున్నామని, అలాగే ఐ ఆర్ మరియు పి ఆర్ సీ లపై వెంటనే ప్రకటన చేయాలని అల్లూరి జిల్లా టి ఆర్ టి యు వర్కింగ్ ప్రెసిడెంట్ కేబి సింహాచలం డిమాండ్ చేశారు.

# మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యం వెంటనే కల్పించాలి.

**ఏలూరు మార్చి 11(ప్రజాక్షేత్రం):**జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు డాక్టర్ విజయకృష్ణ వంటిపల్లి గోపన్నపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల తనిఖీలో విద్యార్థుల అవస్థలు చూసి వెంటనే మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు డాక్టర్ వంటిపల్లి విజయకృష్ణ సిబ్బందికి సూచించారు. దాతలు ఇచ్చిన మంచినీటి శుద్ధి పరికరాన్ని సద్వినియోగం చేసుకోకపోవడం, ఏళ్ల తరబడి నిరుపయోగంగా పక్కన పడేయటం, వందల్లో ఉన్న విద్యార్థులకు ప్లాస్టిక్ డ్రమ్ముల్లో అపరిశుభ్ర స్థితిలో త్రాగునీటిని అందుబాటులో ఉంచడం సహించరానిదని ఆయన అసహనం వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరుపై విద్యార్థుల నుండి తీవ్ర విమర్శలు వస్తున్నాయని, సత్వరమే స్పందించి గాడిన పెట్టే దిశగా చర్యలు తీసుకోవాలని లేనిచో శాఖా పరమైన చర్యలు తప్పవని విజయకృష్ణ హెచ్చరించారు. నూతనంగా నిర్మించిన మరుగుదొడ్లకు తాళాలు వేసి ఉంచుతున్నారని అరకొర సదుపాయాలు ఉన్న మరుగుదొడ్డితో ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థినులు తమ సమస్యలను చెబుతుంటే సిగ్గుపడాల్సి వచ్చిందని ఇటువంటి పరిస్థితులు మరల పునరావృతం కాకుండా విద్యార్థినుల అవసరాలను గ్రహించి తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులు వారికి సూచించారు. రికార్డులు తనిఖీ చేశారు. సరుకు వివరాలు అడిగి తెలుసుకున్నారు.



వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు వంటశాలను చేరుకొని అక్కడి వసతులను వంటకాలను పరిశీలించారు. పరిశుభ్రతను పాటించాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని సఫలీకృతం చేసేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని ఎక్కడా అలసత్వం వహించరాదని సిబ్బందికి హితవు పలికారు.

# జర్నలిస్టులను పరామర్శించి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన జాతీయ జర్నలిస్ట్ ల సంఘం కార్యదర్శి గంట్ల

**విశాఖపట్నం,మార్చి 11(ప్రజాక్షేత్రం):**నగరంలోని వివిధ ఆసుపత్రు ల్లో చికిత్స పొందుతున్న జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులను మంగళవారం సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు పరామర్శించారు. సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ గా సుదీర్ఘ కాలము నుంచి విధులు నిర్వహిస్తున్న చుక్కల సత్యనారాయణ సర్జరీ నిమిత్తం విమ్స్ ఆసుపత్రిలో చేరారు. ఈ మేరకు ఆయనను శ్రీనుబాబు పరామర్శించి ధైర్యం చెప్పారు. అలాగే మరో సీనియర్ పాత్రికేయుడు టీ కృష్ణమూర్తి నాయుడు తన మాతృమూర్తి అచ్చయమ్మ ను న్యూరో అత్యవసర చికిత్స వార్డులో చేర్పించారు. ఈ మేరకు కృష్ణమూర్తి నాయుడు వారి మాతృమూర్తిలను, కుటుంబ సభ్యులు ను గంట్ల శ్రీనుబాబు పరామర్శించి



వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. జర్నలిస్టులకు తన వంతు అండగా ఉంటానని, పరిధి మేరకు సహాయం అందిస్తానని భరోసా ఇచ్చారు. కష్ట సమయంలో సాటి జర్నలిస్ట్ మిత్రులకు అండగా ఉండాలన్నదే తన ఆకాంక్షగా గంట్ల శ్రీను బాబు పేర్కొన్నారు.

# చింతలపూడి మస్జిద్ దాతలు కురాన్ పుస్తకాలు పంపిణీ

**ఏలూరు మార్చి 11(ప్రజాక్షేత్రం):**

ఖురాన్ ఇస్లాం జీవిత సరళి హదీసులు తెలుగు కురాన్ నమాజ్ పుస్తకాలు మహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్ర పుస్తకాలను దాతలు రెహమాన్, ఆఫీస్, జలీల్, రంజాన్, ఆలీ, పుస్తకాలను చింతలపూడి మసీదుకు చింతలపూడి ముస్లిం పట్టణ అధ్యక్షులు అక్బర్ అలీ జమాత్ ఇస్లాం హింద్ ఆధ్వర్యంలో చింతలపూడి మసీదుకు అందించడం జరిగినది.



# ప్రభుత్వ అసైన్డ్ భూముల రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని అరికట్టండి:ఎం సి పి ఐ యు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

**నిబంధనలను అతిక్రమించి భూ దందాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి..**
**అనర్హుల స్వాధీనంలోని ప్రభుత్వ అసైన్డ్ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి**
**ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో ఆర్డీవో ఆఫీస్ వద్ద ఆందోళన-వినతి**



**నర్సంపేట,మార్చి 11 (ప్రజాక్షేత్రం):**ప్రభుత్వ అసైన్డ్ భూములలో భూ దందాలకు పాల్పడుతూ నిబంధనలను అతిక్రమిస్తూ శాంతిభద్రతల సమస్య సృష్టిస్తున్న వ్యక్తులపైన చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని ఎంసిపిఐ యు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు.

మంగళవారం రోజు ఎంసీపీఐ యు నర్సంపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నర్సంపేటలో అత్యంత విలువైన ప్రభుత్వ అసైన్డ్ భూములను భూ కబ్జాదారుల నుంచి కాపాడాలని పేదల స్వాధీనంలో ఉన్న ప్రభుత్వ భూములను క్రమబద్ధీకరించాలని కోరుతూ స్థానిక ఆర్డిఓ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించి ఆర్డీవో ఉమాదేవి గారికి మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణం జనాభాపరంగా పెరిగి మునిసిపాలిటీ గా అవతరించిందని కానీ పేదలకు నివసించడానికి నిలువ నీడ లేక వేలాది కుటుంబాలు కిరాయి చెల్లిస్తూ జీవిస్తున్నారని మరోవైపు పేదలకు చెందాల్సిన ప్రభుత్వ అసైన్డ్ భూములు రోజురోజుకీ అన్యాక్రాంతం అవుతున్నాయని అధికారాన్ని అండగా చేసుకొని చట్టాలను నిబంధనలను అతిక్రమించి ఏం చేసినా చెల్లుతుందిలే అన్నట్లుగా వ్యవహరిస్తూ ఎలాంటి హక్కులు లేకపోయినా ప్రభుత్వ అసైన్డ్ భూములలో హద్దు రాళ్లు పాతుతూ మధ్యతరగతి ప్రజలను మభ్యపెడుతూ అమ్మకాలకు కొనుగోళ్లకు పాల్పడుతున్నారని ఈ క్రమంలో భూకబ్జా దారులు భూమి తమదంటే తమదంటూ గొడవలు పడుతూ లేనిపోని శాంతిభద్రతల సమస్యలను సృష్టిస్తున్నారని దీంతో చుట్టుపక్కల ప్రజానీకం భయాందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వే నెంబర్ 111, 702, 813, 204 తదితర ప్రభుత్వ అసైన్డ్ భూములు యదేచ్ఛగా క్రయవిక్రయాలకు పాల్పడుతున్న అధికార యంత్రాంగంకు ఫిర్యాదులు చేసిన పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అసైన్ భూముల రక్షణకు ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోకపోతే ఎర్రజెండా ఆధ్వర్యంలో పేదలను సమీకరించి అట్టి భూముల రక్షణకు పేదలకు నిలువ నీడ కల్పించడానికి పూనుకుంటామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి ఏఐసిటియు జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ మాషూక్ స్థానిక నాయకులు గజవెల్లి జగపతి నకినబోయిన మహేష్ అశోక్ మాలమ్మ జమున కృష్ణ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను ప్రారంభించి కూలీలకు పనులు కల్పించాలి.

**సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి**

**నాంపల్లి, మార్చి 11(ప్రజాక్షేత్రం):**మండలం వ్యాప్తంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను అన్ని గ్రామాలలో ప్రారంభించి వ్యవసాయ కూలీలకు, గ్రామీణ పేదలకు పనులు కల్పించాలని సిపిఎం నాంపల్లి మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. మంగళవారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, పోరుబాట లో భాగంగా సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ మండలంలో వేలాదిమంది రోజు పనులు కల్పించాలని అధికారులకు మొరపెట్టుకుంటే కేవలం కొంతమందికే ఉపాధి హామీలో పనులు కల్పిస్తే మిగతావారు ఏమి పనులు చేసి తమ కుటుంబాలను పోషించుకుంటారని ప్రశ్నించారు. ఇప్పటికే గ్రామాలలో వ్యవసాయ పనులు, ఇతర పనులు చేయడానికి లేక డబ్బులు రాక తమ కుటుంబాలను పోషించుకునే మార్గం లేక అర్ధాకలితో అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కూడా తెలంగాణ రాష్ట్రంలోని జాతీయ గ్రామీణ



ఉపాధి కూలీలపైన కక్ష సాధింపు ధోరణితో వ్యవహరిస్తున్నదని, ఈ పనులే చేయాలని కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఆంక్షలు పెట్టడం కూడా కరెక్ట్ కాదని అన్నారు. కూలీలు ఎక్కువ మొత్తంలో పాల్గొని పనులు చేయడానికి వివిధ పనులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తు చేసుకున్న వారందరికీ పని చూపించాలని, జాబ్ కార్డు ఇవ్వాలని కోరారు. రానున్న వేసవిలో పని ప్రదేశాల్లో కూలీలకు టెంటు, మంచినీరు సౌకర్యం, మెడికల్ కిట్టు ఏర్పాటు చేయాలని, సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని, రోజు కూలీ 800 రూపాయలు ఇవ్వాలని నర్సింహ డిమాండ్ చేసినారు. ఇంకా ఈ కార్యక్రమంలో వ్యవసాయ కూలీలు గాదెపాక కృష్ణ, నాంపల్లి యాదయ్య , బోయగూడెం లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# హోలీ... రంగుల పండగ.

**v హిరణ్యకశిపుడాదేశం,ప్రహల్లాదుని హరి భక్త పారవస్యం**
**...... హోలిక రాక్షసి ఆకస్మిక దహనం**
**మహాశివుని కరుణాకటాక్షం... మన్మధుడి పునఃజననం**
**బలరామకృష్ణులుయ్యాలోత్సవం.....హోలీ పండగ సారాంశం.**
**రంగులుతో హోలీ ఉత్సవ జోరు.....వైరస్ వ్యాధులు పారా హుషార్.**
**రంగులతో రాధాకృష్ణా ప్రేమాయణం.వర్ణ బేధ స్వస్తికి శుభపరిణామం.**
**రంగురంగుల జీవితం...కావాలి హోలీ పండగ మధురమైన జ్ఞాపికం.**



**శివ్వాం. కిరణ్ కుమార్.**
**ప్రధానోపాధ్యాయులు**
**డి. ఎ. వి. హైస్కూల్**
**సీలేరు**
**అల్లూరి సీతారామరాజు (జిల్లా )**
**ఫోన్ నెం. 6281445433**

# పాడి రైతుల బిల్లులను వెంటనే చెల్లించాలి:సిర్పంగి స్వామి

**వలిగొండ,మార్చి 11(ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మండల కేంద్రంలో పాల రైతు బిల్లులను వెంటనే చెల్లించాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. పాల రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రేపు జిల్లా కలెక్టర్ రేట్ వద్ద నిర్వహించబోయే మహా ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పాల రైతుల బిల్లులు రాక కుటుంబాలను గడుపుకోవడానికి కష్టతరంగా మారిందని అన్నారు.



# గోపరాజు పల్లి లో స్వపరిపాలన దినోత్సవం

**వలిగొండ,మార్చి 11(ప్రజాక్షేత్రం):**యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండలం లోని గోపరాజు పల్లి గ్రామంలో మంగళవారం రోజున ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవం భాగంగా ,కలెక్టర్ గా జిన్నికల సాయి ప్రియా,డి ఈ ఓ గా సంగిశెట్టి చంద్రం,పాఠశాల హెడ్మాస్టర్ గా వలమల్ల మనిషా, టీచర్స్ గా నవ్య, సునీక్ష ,నవీన్,ఉదయ్ కుమార్ గా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,ఉపాధ్యాయురాలు రేవతి అమ్మ ఆదర్శ,పాఠశాల చైర్మన్ రుద్రపల్లి శ్రీలత ఇతరులు పాల్గొన్నారు.



# మాదిగ జాతిని మోసం చేసిన ద్రోహి రేవంత్ రెడ్డి

## ఉస్మానియా యూనివర్సిటీలో మాదిగ విద్యార్థుల నిరసన దీక్ష



**హైదరాబాద్ మార్చి 11(ప్రజాక్షేత్రం):**ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం లేకుండా ఉద్యోగ ఫలితాలు ఇవ్వడాన్ని నిరసిస్తూ ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల ముందు రిలే నిరాహార దీక్షను ఎం ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్షులు మంద రాజు మాదిగ అధ్యక్షతన మాదిగ విద్యార్థులు చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో గత మూడు దశాబ్దాల పోరాటంతో సాధించిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను మాదిగ జాతి నోటికాడి ముద్దను దూరం చేస్తుంది రేవంత్ రెడ్డి సర్కార్ అని, అందరికంటే ముందే తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తామని నిండు అసెంబ్లీలో మాట ఇచ్చిన రేవంత్ రెడ్డి నేడు మాదిగ జాతికి ద్రోహం చేస్తూ మాలల కుట్రలకు, మాలల వత్తిల్లకు లొంగి వర్గీకరణ లేకుండా ఫలితాలను ప్రకటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రూప్ 1,గ్రూప్ 2,గ్రూప్ 3, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, మిగతా అన్ని ఉద్యోగ ఫలితాలను తక్షణమే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. వర్గీకరణ లేకుండా ఉద్యోగ భర్తీ చేయడం వల్ల డీఎస్సీ ఫలితాలలో మాదిగలకు తీవ్ర అన్యాయం జరిగింది, నేడు గ్రూప్స్ మిగతా ఉద్యోగాలలో కూడా వర్గీకరణ లేని ఫలితాలతో అన్యాయం జరుగుతుందని, ఉద్యోగాలు భర్తీ పూర్తయ్యాక వర్గీకరణ జరిగిన మాదిగ జాతికి అందే ఫలితం శూన్యం అవుతుందని, తక్షణమే ఉద్యోగ భర్తీ ఫలితాలను నిలుపుదల చేసి వర్గీకరణ చట్టం చేయాలి అని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని విశ్వవిద్యాలయాలలో ఈ నిరసన కార్యక్రమాలు కొనసాగుతున్నాయని వర్గీకరణ చట్టం అయ్యేంతవరకు మా నిరసనను ఆపేది లేదని హెచ్చరించారు. మాదిగలకు ద్రోహం చేస్తే గత పాలకులకు పట్టిన గతే రేవంత్ రెడ్డికి పడుతుందని హెచ్చరించారు. శాంతియుతంగా చేపట్టిన దీక్షకు పోలీసులు టెంటు వేయనీయలేదు అయినా మా ఆవేదనని వ్యక్తం చేయడానికి మండుటెండను కూడా లెక్క చేయకుండా దీక్షను కొనసాగిస్తున్నాము అని అన్నారు. నిరసన దీక్షకు ప్రముఖ కవి వేముల ఎల్లయ్య హాజరయ్యి ఎం ఎస్ ఎఫ్ నాయకులకు పూలమాలవేసి దీక్షను ప్రారంభించారు. దీక్షలో ఎం ఎస్ ఎఫ్ జాతీయ అధ్యక్షులు చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ, ఎం ఎస్ ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ, జాతీయ కార్యదర్శి డాక్టర్ పల్లెర్ల సుధాకర్ మాదిగ, దీక్ష కు సంఘీభావంగా విద్యార్థి సంఘాల నాయకులు (జార్జిరెడ్డి) S.నాగేశ్వరావు, టిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి జీడి అనిల్, రాష్ట్ర కన్వీనర్ జంగిలీ దర్శన్, తదితరులు, విద్యార్థులు దీక్షలో పాల్గొన్నారు.

## నర్సంపేట లో రోజురోజుకు పెరుగుతున్న భూ తగాదాలు తగాదాల్లో ఎస్సై కి స్వల్ప గాయాలు

**నర్సంపేట మార్చి 11(ప్రజాక్షేత్రం):**వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని మాదన్నపేట రోడ్డులో గల ట్రిబుల్ వన్ అసైన్డ్ భూమి 2019లో మాజీ సైనికుడికి చెందిన భూమిని బిఆర్ఎస్ పార్టీ కి చెందిన రామస్వామి నాయక్ అతని స్నేహితులు మరికొందరు కలిసి నాలుగు ఎకరాల భూమిని కొనుగోలు చేశారు. అప్పుడు ఎకరం 50 లక్షలు చొప్పున మూడు ఎకరాల భూమికి కోటి 50 లక్షలు రామస్వామి భూయజమానులకు చెల్లించాడు. అసైన్డ్ భూమి కోర్టు వివాదంలో ఉన్న భూమి రిజిస్ట్రేషన్ కాకపోవడంతో అతను మిగతా డబ్బులు చెల్లించడానికి ముందుకు రాకపోవడంతో భూ వివాదం అలాగే ఉంది. ఈ నేపథ్యంలో మరల ఆ భూమిని కాంగ్రెస్ పార్టీకి చెందిన రామానంద్ అతని స్నేహితులు కలిసి 2024 లో భూమిని కొనుగోలు చేశారు. అప్పటినుండి ఈ భూమి మధ్య ఇరువర్గాల మధ్య తరచుగా గొడవలు జరుగుతున్నాయి. ఈ వివాదం కోర్టులో నడుస్తుండగా నేడు ఇరు వర్గాలకు చెందిన కొందరు భూమిలో పనులు జరుపుతున్నారని అడ్డుకోవడంతో ఇరువర్గాల మధ్య రాళ్లతో దాడి జరిగింది. పట్టణ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని చెదర గొట్టే సమయంలో ఎస్సై రవికుమార్ కు మరియు సిఐ రమణమూర్తికి స్వల్ప గాయాలు కావడం జరిగింది ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డిసిపి మరియు ఆర్డీవో ఉమారాణి, ఏ సి పి కిరణ్ కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## అనంతగిరికి వెళితే వీటిని అసలు మిస్ కావొద్దు!

- **అనంతగిరిలో రూ. 1000 కోట్లతో పర్యాటక అభివృద్ధిపనులు**
- **వికారాబాద్‌కు సమీపంలో 3750 ఎకరాల్లో విస్తరించిన అనంతగిరి హిల్స్**
- **రాత్రి వేళ క్యాంప్‌ఫైర్ సైతం**

**వికారాబాద్ మార్చి 11(ప్రజాక్షేత్రం):**పర్యాటక అభివృద్ధితో సందర్శకులను ఆకట్టుకునే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం 202530 కొత్త విధానాన్ని రూపొందించిన విషయం తెలిసిందే. పలు సర్క్యూట్లను గుర్తించి ఆయా ప్రాంతాల రూపురేఖలు మార్చేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఈ జాబితాలో వికారాబాద్ జిల్లా అనంతగిరికి సైతం చోటు దక్కించుకుంది. ఇక్కడ పలు రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. కేవలం నెల రోజుల్లోనే వాటిని అందుబాటులోకి తేనుండటం విశేషం.

**మూడువేల ఎకరాల పై చిలుకు**

ఆధ్యాత్మిక, ప్రకృతి, చారిత్రక, వారసత్వ కట్టడాలు, పురావస్తు సంపదకు నెలవైన అనంతగిరి అటవీ ప్రాంతాన్ని వారాంతపు సెలవు రోజుల్లో వేలాది మంది సందర్శిస్తారు. చారిత్రక నేపథ్యం ఉన్న ఈ ప్రాంతం వికారాబాద్‌కు సమీపంలో 3750 ఎకరాల్లో విస్తరించి ఉంది. టూరిస్టుల మదిని దోచేలా వివిధ ఆకృతుల్లో ఉద్యానాలు, ఆట స్థలాలు అందుబాటులోకి తేనున్నారు. ఇక్కడ ఎత్తయిన కొండలు, దట్టమైన చెట్ల మధ్య పద్మనాభ స్వామి ఆలయం కొలువై ఉంది. ఇక్కడి అరుదైన ఔషధ మొక్కలను సంరక్షిస్తూనే మరోవైపు మరింత శోభాయమానంగా తీర్చిదిద్దుతున్నారు.

**అటవీ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో**

ప్రభుత్వం తొలి విడతలో రూ.వెయ్యి కోట్లు కేటాయించగా, వివిధ పనులు చేపట్టారు. ప్రస్తుతం అటవీ అభివృద్ధి సంస్థ (ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్) ఆధ్వర్యంలో నాలుగు పాత గుడారాలను అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారు. అడవిలో పక్షుల కిలకిలా రావాల మధ్య 3 కిలో మీటర్ల దూరం వరకు నడక సాగించేలా, 3 నుంచి 4 కిలో మీటర్ల వరకు ట్రెక్కింగ్ చేసే సదుపాయం కూడా కల్పిస్తున్నారు.

**క్యాంప్ఫైర్ అందుబాటులోకి**

సాయంత్రం వేళ 5 నుంచి 10 కిలో మీటర్లు సాగే సఫారీలో చుక్కల దుప్పులు, కృష్ణ జింకలు, అడవి పందులు, పునుగుపిల్లి, నెమళ్లను నేరుగా చూసేలా ఏర్పాట్లు చేస్తున్నారు. రాత్రి వేళ వెచ్చదనానికి క్యాంప్‌ఫైర్‌ను అందుబాటులోకి తీసుకొస్తున్నారు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి మరుసటి రోజు ఉదయం 11 వరకు రాత్రి వసతి, భోజనం, సఫారీ కలిపి ఒక్కొక్కరికి రూ.3 వేలు చొప్పున వసూలు చేయాలని ఎఫ్‌డీసీ భావిస్తోంది.




## ఏసీబీ వలలో మున్సిపల్ ఆర్ఐ..

- **రూ.12 లంచం తీసుకుంటూ పట్టుబడ్డ జానయ్య**
- **కార్యాలయంలో కొనసాగుతున్న సోదాలు**

**మెదక్, మార్చి 11(ప్రజాక్షేత్రం):**మున్సిపల్ రెవెన్యూ అధికారి మ్యుటేషన్ కోసం లంచం తీసుకుంటూ ఏసీబీ వలకు చిక్కిన సంఘటన మంగళవారం మెదక్ పట్టణంలో చోటుచేసుకుంది. మెదక్ మున్సిపాలిటీలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న జానయ్య ఇంటి మ్యుటేషన్ కోసం బాధితుడి నుంచి రూ. 12 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు వలపన్ని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈక్రమంలో మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ దాడులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. పూర్తి స్థాయి విచారణ తర్వాత మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు న్నాయి.



## లక్షలు వెచ్చించారు.. ప్రారంభించడం మరిచారు

**బంట్వారం మార్చి 11(ప్రజాక్షేత్రం):**

గత కొన్ని సంవత్సరాల క్రితం మీటింగ్ హాల్ భవనం ఏర్పాటుకు శ్రీకారం చుట్టి లక్షలు వెచ్చించి అసంపూర్తి పనులతో ప్రారంభానికి నోచుకొని మీటింగ్ హాల్ భవనం బంట్వారం మండల కేంద్రంలో నెలకొంది. వివరాల్లోకి వెళ్తే వికారాబాద్ జిల్లా బంట్వారం మండల కేంద్రంలో దాదాపు 15 సంవత్సరాల క్రితం అప్పటి రంగారెడ్డి జడ్పీ చైర్ పర్సన్ గా ఉన్న పట్నం సునీతామహేందర్ రెడ్డి, జడ్పీ నిధులను మంజూరు చేసి మీటింగ్ హాల్ భవన నిర్మాణ పనులు చేపట్టారు. అయిన చిన్న చిన్నపాటి అసంపూర్తి పనులు పెండింగ్ పడడంతో అప్పటి నుండి ఇప్పటి వరకు భవనం ప్రాంబించకపోవడం పట్ల ప్రజలు ప్రజాధనాన్ని వృధా పరుస్తున్నారని మండిపడుతున్నారు. భవన నిర్మాణానికి లక్షలు వెచ్చించి చిన్న చిన్న పనులను అడ్డం పెట్టుకొని భవనాన్ని నిరుపయోగంగా ఉంచడం సరికాదన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి భవన నిర్మాణ పనులు పూర్తి చేసి వాడుకలోకి తీసుకురావాలని స్థానికులు కోరుకుంటున్నారు.



## బేడీలు వేసి వెట్టిచాకిరి

- **నిజామాబాద్ జిల్లా బోధన్ పోలీస్‌స్టేషన్‌లో ఓ యువకుడిపై పోలీసుల పైశాచికత్వం**
- **కాళ్లకు సంకెళ్లు వేసి మరీ వెట్టిచాకిరి చేయించిన ఖాకీలు**
- **సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన వీడియోలు**

**నిజామాబాద్ మార్చి 11(ప్రజాక్షేత్రం):**బైక్ చోరీ చేశాడనే అనుమానంతో ఓ యువకుడిపై ఖాకీలు పైశాచికత్వం ప్రదర్శించారు. నిజామాబాద్ జిల్లాలోని బోధన్ పోలీస్ స్టేషన్‌లో కాళ్లకు బేడీలు వేసి బంధించి వెట్టిచాకిరి చేయించిన అమానుష ఘటన చోటు చేసుకుంది. అయితే ఆ యువకుడి చేత తాను కూర్చున్న స్థలాన్ని ఓ పోలీసు ఊడిపించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

**కమిషనర్ సీరియస్**

కాళ్లకు సంకెళ్లు వేసి పోలీస్‌స్టేషన్‌లో చీపురుతో ఊడిపించడం ఏంటని పలువురు మండిపడుతున్నారు. దీనిపై జిల్లా పోలీసు కమిషనర్ సాయి చైతన్య సీరియస్ అయినట్లు సమాచారం. ఈ ఘటనకు సంబంధించిన బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించినట్లు తెలుస్తోంది




## ఎస్సీల వర్గీకరణ తర్వాతనే ఉద్యోగ నియామకాలు చేపట్టాలి..

**ఎం ఎస్ పి వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పి ఆనంద్**

**వికారాబాద్ మార్చి 11(ప్రజాక్షేత్రం):**ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎస్సీల వర్గీకరణకు చట్టబద్ధత తరువాతనే ఉద్యోగ నియామకాలను చేపట్టాలని మంగళవారం వికారాబాద్ ఆర్డీవో కార్యాలయం ముందు 2వ రోజురిలే దీక్ష కొనసాగింది. ఈ దీక్ష కార్యక్రమంలో ఎం ఎస్ పి వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పి ఆనంద్ మాట్లాడుతూ నిండు అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి మాదిగలకు ఇచ్చిన హామీని మరచి గ్రూప్ 1 ఫలితాలను విడుదల చేయడం మాదిగలను మోసం చేయడమే అని మండిపడ్డారు. సుప్రీం కోర్టు ఎస్సీ రిజర్వేషన్ల అనుకూలంగా తీర్పు వచ్చిన తర్వాత నిండు అసెంబ్లీలో వెంటనే స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి ఉద్యోగ నియామకాలు చేపట్టడం మాదిగల పట్ల కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. మాదిగల మీద కపట ప్రేమ ఆపి తక్షణమే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్ట భద్దత తెచ్చి మాదిగల పట్ల నిజమైన ప్రేమను చూపాలని మండిపడ్డారు. అన్ని ఉద్యోగాలలో వర్గీకరణ అమలు చేయకుంటే కాంగ్రెస్ పై మాదిగల తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ స్వామి దాసు, దప్పు మహేందర్, జైపాల్, స్యూర ప్రకాశ్, జగదీష్, మహిళా నాయకురాలు పుష్పలత తదితరులు పాల్గొన్నారు.




## ఇంటర్మీడియట్ ఇంగ్లీష్ పరీక్షలో ప్రశ్నకు పూర్తిగా మార్కులు ఇవ్వాలి:వేముల నాగరాజు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు


**వలిగొండ,మార్చి 11(ప్రజాక్షేత్రం):**భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ ఎఫ్ ఐ వలిగొండ మండల కేంద్రంలోని స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించగా, ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు పాల్గొని మాట్లాడుతూ, ఇంటర్ రెండవ సంవత్సరము ఇంగ్లీష్ పరీక్షల్లో ఇంటర్ బోర్డు నిర్లక్ష్యం తప్పిదం కారణంగా విద్యార్థులు నష్టపోతున్నారు అన్నారు. తక్షణమే విద్యార్థులకు మార్కులు కలిపి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఇంటర్ బోర్డు పరీక్ష నిర్వహణలో జాగ్రత్తలు తీసుకోవడం లేదు అన్నారు. ఇంగ్లీష్ పేపర్లో 7వ ప్రశ్నలో డయాగ్రమ్ కనిపించకుండా విద్యార్థులను కన్ఫ్యూజ్ అయ్యేలా చేశారు అన్నారు,ప్రశ్న అటెంప్ట్ చేసిన వారికి మార్కులు ఇస్తామని బోర్డు కార్యదర్శి ప్రకటన చేసిన తప్పును వెనుకేసుకునేలా ఉంది, అందుకే పరీక్ష రాసిన వారందరికీ మార్కులు ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ గా ప్రభుత్వానికి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు వేముల జ్యోతిబాసు,మండల అధ్యక్షులు నరేందర్,బుగ్గ ఉదయ్,ఫార్టీన్ సాయి,వినయ్ పాల్గొన్నారు.



## రేవంత్ రెడ్డి సర్కారుతో తాడోపేడో తేల్చుకోవడానికి ఎమ్మార్పీఎస్ సిద్ధం

**ఎం ఎస్ పి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న మాదిగ..**

**సూర్యాపేట మార్చి 11(ప్రజాక్షేత్రం):** ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ చట్టం అయ్యేంతవరకు ఉద్యోగ నియమకాలనీ నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 9 నుండి నిరావధిక దీక్షలు చేపట్టడం జరిగిందని మహాజన సోషలిస్టు పార్టీ (ఎం ఎస్ పి) సూర్యాపేట జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న మాదిగ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు చింత వినయ్ బాబు మాదిగ లు అన్నారు.మంగళవారం 3 వ రోజు కొనసాగుతున్న దీక్షలో ముఖ్యఅతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ ఎస్ సి రిజర్వేషన్ల వర్గీకరణ సాధనకై మహాజననేత మానవతా ఉద్యమాల పితామహుడు పద్మశ్రీ అవార్డ్ గ్రహీత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఏర్పడ్డ ఎమ్మార్పీఎస్ ఉద్యమం మాదిగ హక్కులే కాదు మానవ హక్కుల సాధన కోసం పోరాటాలు చేసి ఫలితాలు సాధించిన చరిత్ర అందరికీ విధితమే. ఎస్ సి రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం కై రేవంత్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉన్నామని చెప్తూ మాదిగ, ఉప కులాలను మోసం చేస్తున్నాడని రేవంత్ రెడ్డి సర్కారుతో తాడోపేడు తేల్చుకోవడానికి ఎంఆర్పిఎస్ సిద్ధమవుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఇకనైనా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ను వెంటనే అమలు చేయాలని గ్రూప్ 1,2,3 ఇతర ఉద్యోగ నియామకాలను వెంటనే నిలిపి వేయాలని ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి, నాయకులు చింతలపాటి చిన్న శ్రీరాములు మాదిగ, బోడ శ్రీరాములు మాదిగ, ఎర్ర వీర స్వామి మాదిగ, ములకలపల్లి రవి మాదిగ, కనుకుంట్ల వెంకన్న మాదిగ దాసరి వెంకన్న మాదిగ బొడ్డు విజయ్ కుమార్ మాదిగ, వల్దాస్ జానీ జే మాదిగ, గంట బిక్షపతి మాదిగ, మేడి కృష్ణ మాదిగ పడిదల సోమన్న మాదిగ, దైద శ్రీను మాదిగ, సిరపంగి లింగస్వామి మాదిగ, చింత వెంకన్న మాదిగ,పంతం లింగన్నమాదిగ, చిప్పలపల్లి అరుణ్ కుమార్ మాదిగ, కొంగర సైదులు మాదిగ, బొజ్జ సుమన్, తదితరులు పాల్గొన్నారు.



## మండల కేంద్రంలో రెచ్చిపోతున్న దొంగలు

**ఇదే నిజం ,మల్యాల:** వేసిఉన్న ఇంటి తాళాలు పగలగొట్టి దొంగతనం జరిగిన సంఘటన మండల కేంద్రంలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం మల్యాల గ్రామానికి చెందిన అస్మా సుల్తానా భర్త నజీరుద్దీన్ ఆమే తన ఇంటి మొత్తం కుటుంభసభ్యులతో కలిసి తేదీ:06032025 రోజున తన ఇంటి కి తాళాలు వేసి బిడ్డ ఇంటికి జగిత్యాల కు వెళ్లి . తిరిగి మంగళవారం రోజు ఉదయం 10:00 గంటలకి ఇంటికి వచ్చి చూడగా తన ఇంటి తలుపుల తాళాలు పగలగొట్టి, ఇంట్లోని బీరువాలో గల 5 తులల బంగారు ఆభరణాలు, 25 వేల నగదు గుర్తు తెలియని దొంగలు దొంగలించినారని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ నరేష్ కుమార్ తెలిపారు.



# ఈ అలవాట్లు మీ పిల్లల్ని స్మార్ట్‌గా మారుస్తాయి

తమ పిల్లలు అన్నింటిలో ముందుంటూ స్మార్ట్‌గా ఉండాలని ప్రతి తల్లిదండ్రులు కోరుకుంటున్నారు. చదువుతో పాటు కెరీర్‌లో కూడా తమ పిల్లలు దూసుకుపోవాలనుకుంటున్నారు. అయితే ఇందుకు చిన్నప్పటి నుంచే సోపానాలు వేయాలని నిపుణులు చెప్తున్నారు. అంతేకాకుండా తమ పిల్లలు తెలివైన వారిగా మారాలంటే తల్లిదండ్రులు తెగ కష్టపడాల్సిన అవసరం లేదని, తమ పిల్లలకు కొన్ని విషయాలు అలవాట్లుగా మారిస్తే సరిపోతుందని అంటున్నారు నిపుణులు. ముందుగా పిల్లలను మేధావులుగా పెంచాలి. ఏ విధమైన కార్యకలాపాలు పిల్లలను ప్రతిభావంతులుగా మారుస్తాయో తెలుసుకోవాలి అప్పుడే వారు సక్సెస్ అవుతారు. ఆ తర్వాతే వారిని ప్రోత్సహించండి. అటువంటి విషయాలను మీరు తెలుసుకోవాలి. అప్పుడే పిల్లలు జీవితంలో విజయవంతమైన వ్యక్తులుగా ఉంటారు. పిల్లల్ని స్మార్ట్‌గా మార్చాలంటే వారికి కొన్ని అలవాట్లు అలవర్చాల్సి ఉంటుంది. అవేంటంటే..

**ధ్యానం**
తగినంత మనశ్శాంతిని ఇవ్వడం, ధ్యానం సాధన చేయడం వల్ల రోజంతా చురుకుగా ఉండేందుకు శక్తి లభిస్తుంది. రోజూ 15 నిమిషాలు ధ్యానం చేస్తే జీవితంలో ఎలాంటి సవాలునైనా ఎదుర్కొనే ధైర్యం ఉంటుంది. ధ్యానం అంటే శ్వాస మీద ధ్యాస. ఇలా చేస్తే పిల్లలకు ఏకాగ్రత అనేది బాగా పెరుగుతుంది. ఒక లక్ష్యంపై ఫోకస్ చేస్తారు.

**సంగీతం**
సంగీతం గురించి పిల్లలకు చిన్నప్పటి నుంచే నేర్పించాలి. సంగీత పరికరాలను వాయించడం నేర్చుకోవాలి. ఇది మీ పిల్లల దృష్టిని మెరుగుపరుస్తుంది. వినూత్న ఆలోచనను కూడా ప్రోత్సహిస్తుంది. క్రియేటివిటీ పెరుగుతుంది.

**గార్డెనింగ్**
గార్డెనింగ్ అనేది శరీరం, మనస్సును చురుకుగా ఉంచడం చేస్తుంది. మీ పిల్లలు మొక్కలు ఎలా పెరుగుతాయో, వాటికి ఏమి అవసరమో గమనించడం ప్రారంభించాలి. కొత్త ఆలోచనలు అభివృద్ధి చెందుతాయి. ప్రకృతిపై ప్రేమ పెరుగుతుంది. ఇది మనసును ప్రశాంతంగా ఉంచేలా చేస్తుంది.

**రాయడం**
ప్రతిరోజూ ఒక పేజీలో ఏదైనా రాయమని పిల్లలను అడగండి. పిల్లలు రాసిన వాటిని ఇతరులకు చెప్పి సంతోషపెట్టండి. వారిని వ్యాసాలు రాసేలా ప్రోత్సహించండి. ఎందుకంటే ఇలా చేస్తే సృజనాత్మకత పెరుగుతుంది.

**చర్చలు**
వ్యక్తులతో సహజంగా మాట్లాడటం, వారితో విషయాలు చర్చించడం వంటి కార్యక్రమాలలో పాల్గొనేలా పిల్లలను ప్రోత్సహించండి. ఇది వారి కమ్యూనికేషన్ నైపుణ్యాలను అభివృద్ధి చేస్తుంది. నలుగురిలో మాట్లాడే ధైర్యం వస్తుంది. ఏ విషయంలోనూ భయపడకుండా ఉంటారు. అన్ని విషయాలూ మీకు ధైర్యంగా చెబుతారు.

**ఉదయాన్నే నిద్ర లేవడం**
పొద్దున్నే లేవడం కంటే మంచి అలవాటు లేదు. మీరు ఎంత ధ్యానం చేస్తున్నారో లేదా ఎంత వ్యాయామం చేస్తారో దాని కంటే ఉదయాన్నే నిద్రలేవడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఉదయాన్నే లేచేవారి మైండ్ చురుకుగా ఉంటుంది. వారు అన్ని విషయాల్లో ముందు ఉంటారు. ప్రతీ విషయాన్ని చురుకుగా వింటారు.

**పుస్తక పఠనం**
మీ బిడ్డను పుస్తకాలు చదివేలా చేయండి. మీరు ప్రతిరోజూ ఒక పేజీ చదివినా, మీ మెదడు శక్తి మెరుగుపడుతుంది. పుస్తకాలు చదివితే చాలా నాలెడ్జ్ వస్తుంది. ఏ సబ్జెక్ట్ పైన అయినా వారు అవగాహన కలిగి ఉంటారు.

**శారీరక శ్రమ**
పుస్తకం చదవడం మాత్రమే మెదడు కార్యకలాపాలు పెంచదు. శారీరక శ్రమ కూడా అవసరం. రోజువారీ క్రీడలు, వ్యాయామంలో పిల్లలను చేర్చండి. ఇలా చేయడం వలన పిల్లలు ఆరోగ్యంగా కూడా ఉంటారు. జీవితంలో ఏదైనా సాధించేందుకు మానసికంగానూ శక్తి వస్తుంది.



# సులభమైన ప్రసవం కోసం యోగా చేయాల్సిందేనట..

గర్భం దాల్చిన సమయంలో మహిళలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటారు. వెన్నునొప్పి, నిద్రపట్టకపోవడం, మూడ్ స్వింగ్స్, మారుతున్న శరీరం, చీటికిమాటికి వాష్‌రూమ్‌కి వెళ్లడం ఇలా వారు మానసికంగా, శారీరికంగా తీవ్రమైన ఒత్తిడికి లోనవుతారు. తొమ్మిది నెలలపాటు పడే ఇబ్బందులు ఒక ఎత్తు అయితే.. ప్రసవం సమయంలో ఇంకా దారుణమైన పరిస్థితి ఎదుర్కొంటారు. చాలా మందికి సులభమైన ప్రసవం కావాడం చాలా కష్టంగా మారుతుంది. అయితే యోగా చేయడం ద్వారా ఈ సమస్యలకు చెక్ పెట్టొచ్చని వైద్యులు అంటున్నారు. యోగా చేయడం వల్ల గర్భధారణ సమయంలో పెరిగే ఒత్తిడి తగ్గడమే కాకుండా, ప్రసవం కూడా చాలా సులభంగా అయ్యే ఆస్కారం పెరుగుతుందని చెప్తున్నారు. తల్లి, బిడ్డ ఇద్దరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండటానికి యోగా సహకరిస్తుందని వైద్యులు అంటున్నారు. గర్భధారణ సమయంలో విటమిన్లు, ఖనిజాలతో కూడిన సరైన ఆహారంతో.. మంచి వ్యాయామ ప్రణాళిక చాలా అవసరం. అయితే శారీరక, మానసిక దృఢత్వాన్ని మెరుగుపరచడానికి.. ప్రసవానికి శరీరాన్ని సిద్ధం చేయడానికి ప్రినేటల్ యోగా ఒక గొప్ప మార్గం.

**కండారాల బలం పెరుగుతుంది..**
గర్భధారణ సమయంలో యోగా సాధన చేయడం వల్ల.. మీ భౌతిక శరీరం.. ముఖ్యంగా పెల్విక్ ఫ్లోర్, పొత్తికడుపు కోర్ కండరాలు, తుంటిని టోన్ చేయడంలో సహాయపడుతాయి. ఇది ప్రసవ ప్రక్రియకు మిమ్మల్ని సిద్ధం చేస్తుంది. యోగా మీ కణజాలం, కండరాలను సాగదీయడంలో సహాయపడుతుంది. ఆక్సిజన్, రక్త ప్రసరణను ప్రోత్సహించేటప్పుడు మీ అవయవాలను ప్రేరేపిస్తుంది. అంతేకాకుండా మీ కడుపులో పెరుగుతున్న శిశువును మోయడానికి మీకు శక్తిని పెంచుతుంది. మీరు నీరసంగా ఉండకుండా.. హెల్తీగా ఉండేలా చేస్తుంది.

**సులభమైన ప్రసవం కోసం..**
యోగా ఆసనాలలో మీరు లోతైన శ్వాసలు తీసుకుంటారు. ఇది మీలో ఉన్న ఒత్తిడి, భయాన్ని దూరం చేస్తుంది. మీ ఎమోషన్స్ కంట్రోల్ చేస్తూ.. మిమ్మల్ని శాంతపరుస్తుంది. ప్రెగ్నెన్సీ సమయంలో చాలా సంకోచాలు ఉంటాయి. వాటిని నుంచి మీకు యోగా విశ్రాంతిని ఇస్తుంది. యోగా ఆసనాలు మీ పెల్విక్ ఫ్లోర్ కండరాలను సులభంగా ఉపయోగించడంలో సహాయపడతాయి. ఇది సహజ ప్రసవ సమయంలో శిశువును సమర్థవంతంగా, సాఫీగా నెట్టడానికి మీకు సహాయం చేస్తుంది.

**బిడ్డతో అనుబంధాన్ని పెంచుతుంది**
యోగా మిమ్మల్ని ప్రశాంతంగా ఉంచుతుంది. ఇది మీ శరీరాన్ని లోతైన స్థాయిలో ట్యూన్ చేయడానికి మిమ్మల్ని అనుమతిస్తుంది. మీకు, మీ బిడ్డకు మధ్య ఏమి జరుగుతుందో మరింత తెలుసుకునేందుకు యోగా సహం చేస్తుంది. శ్వాస, కండరాల బలాన్ని పెంచే భంగిమలు చేయడం వల్ల ఇది జరుగుతుంది. మీరు మీ శరీరం గురించి తెలుసుకున్నప్పుడు.. మీరు శిశువుతో బాగా కనెక్ట్ అవుతారు.

**డిప్రెషన్ నుంచి ఉపశమనం**
నిద్రలేమి, వికారం, నడుము నొప్పి, తలనొప్పులు, ఊపిరి ఆడకపోవడం మొదలైన వాటితో పాటు గర్భం చాలా అసౌకర్యాన్ని తెస్తుంది. వాటితో పాటు డిప్రెషన్ కూడా ఎక్కువగా ఉంటుంది. ఏమవుతుందో అనే భయం వల్ల, కుటుంబ సమస్యల వల్ల కూడా ఈ డిప్రెషన్ రావొచ్చు. అయితే యోగా కండరాలను సాగదీయడం, టోన్ చేయడం ద్వారా శరీరంలో రక్త ప్రసరణకు అనుమతిస్తుంది. ఇది విశ్రాంతినిస్తూ.. మిమ్మల్ని ఉత్తేజపరచడంలో సహాయం చేస్తుంది. ఇది మీ బ్యాలెన్స్, వశ్యతను కూడా మెరుగుపరుస్తుంది.

**మంచి నిద్ర పడుతుంది**
గర్భిణీ స్త్రీలు ఎదుర్కొనే మొదటి సమస్య నిద్రలేమి. నడుము, వెన్ను నొప్పి, అసౌకర్యం, వాష్‌రూమ్‌క వెళ్లాల్సి రావడం ఇలా అనేక కారణాలతో వారికి సరైన నిద్ర కూడా ఉండదు. కానీ యోగా చేయడం ద్వారా వారి నిద్ర నాణ్యత పెరుగుతుంది. ఇది మీ నిద్రలేమిని దూరం చేస్తుంది. 2012లో చేసిన ఓ పరిశోధన ప్రకారం.. వారి రెండవ త్రైమాసికంలో యోగా, ధ్యానం సాధన చేసే మహిళలు రాత్రి సమయంలో తక్కువగా మేల్కొన్నట్లు గుర్తించారు.




# అల్లంతో అందమైన కురులు మీ సొంతం..!


వ్యక్తి అందంలో జుట్టు చాలా కీలకం. జుట్టు ఎంత బాగుంటే ఆ వ్యక్తి అందం అంత పెరుగుతుంది. బాగా ఉండటం అంటే ఎక్కువగా ఉండటం కాదు.. ఆరోగ్యంగా, వత్తుగా, నల్లగా ఉండటం. ఇది కాదనలేని వాస్తవం. అందుకే ఆడ మగ అన్న తేడా లేకుండా ప్రతి ఒక్కరూ తమ కురుల అందంపై ప్రత్యేక దృష్టి పెడతారు. ఏమాత్రం జుట్టు రాలుతుందని అనిపించినా, జీవం లేకుండా మారుతుందనుకున్నా వెంటనే దానిని నివారించడం కోసం అనేక తంటాలు పడుతుంటారు. ఖరీదైన బ్యూటీ ప్రొడక్ట్‌స్‌ను వాడతారు. వైద్యులను ఆశ్రయిస్తారు. ఎలాగైనా జుట్టు సమస్యలను తగ్గించుకోవాలని రాత్రింబవళ్లు శ్రమిస్తారు. కొందరికి ఇవి రిజల్ట్స్ చూపించినా.. చాలా మందిలో జుట్టు చెడిపోతుందన్న మనోవ్యథ మరిన్ని సమస్యలకు దారితీస్తుంది. అయితే అందమైన, ఆరోగ్యకరమైన, వత్తైన, నల్లని జుట్టు కోసం ఏవేవో ట్రై చేయాల్సిన అవసరం లేదని నిపునులు చెప్తున్నారు. ఇంట్లో దొరికే అల్లంతో కురుల అందాన్ని అమాంతం పెంచుకోవచ్చని సూచిస్తున్నారు. అల్లంలో యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ కాంపౌండ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇది తలకు రక్త ప్రసరణను ప్రేరేపిస్తుంది. జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. అసలు అల్లం వాడితే జుట్టుకు ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో తెలుసా.. రండి తెలుసుకుందాం..

- అల్లంలో జింజెరాల్ ఉంటుంది. ఇది స్కాల్ప్‌లో సర్క్యులేషన్‌ను మెరుగుపరచడంలో ఉపయోగపడుతుంది. హెయిర్ ఫోలికల్‌స్‌కు పోషకాలను అందిస్తుంది. అల్లంలో యాంటీమైక్రోబయల్ గుణాలు ఉన్నాయి. ఇది జుట్టు పెరుగుదలను నిరోధించే చుండ్రు, ఇతర స్కాల్ప్ సమస్యలను నివారిస్తుంది. ఆరోగ్యకరమైన స్కాల్ప్‌ను నిర్వహించడానికి సహాయపడుతుంది. మొత్తం ఆరోగ్యానికి అల్లం అనేక ప్రయోజనాలను కలిగిస్తుంది.
- అల్లం తలలో రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది. అదే సమయంలో ఇది ప్రతి హెయిర్ ఫోలికల్‌ను ప్రేరేపిస్తుంది. ఫలితంగా పొడవైన, బలమైన జుట్టు ఏర్పడుతుంది. ఇందులోని సమృద్ధిగా ఉండే విటమిన్లు, మినరల్స్, ఫ్యాటీ యాసిడ్స్ మీ జుట్టును బలోపేతం చేయడానికి ఉపయోగపడతాయి. జుట్టు రాలడాన్ని నిరోధించడానికి, తేమ నష్టాన్ని సరిచేయడానికి సహాయపడతాయి.
- అల్లం యాంటీమైక్రోబయల్ లక్షణాలను కలిగి ఉంటుంది. ఇది జుట్టు పెరుగుదలను నిరోధించే చుండ్రు, ఇతర స్కాల్ప్ సమస్యలను నివారిస్తుంది. ఫలితాల కోసం షాంపూలో అల్లం వేసి తలకు మసాజ్ చేసుకోవచ్చు.
- అల్లం సహజ కండిషనింగ్ లక్షణాలను కలిగి ఉంటుంది. తాజా అల్లం ముక్క యొక్క ప్రత్యేకమైన నూనెలు శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి. ఈ యాంటీఆక్సిడెంట్లు మీ హెయిర్ ఫోలికల్స్ డ్యామేజ్, చిట్లడం నుండి రక్షిస్తాయి. జుట్టు విరిగిపోయినట్లయితే జుట్టును కడగడానికి ముందు నీటిలో తాజా అల్లం చల్లుకోండి.
- జుట్టు పెరుగుదల కోసం అల్లం హెయిర్ మాస్క్‌ను తయారు చేసుకోవచ్చు. తాజా అల్లం గ్రైండ్ చేసి దాని రసాన్ని తీయాలి. అందులో ఆలివ్ నూనె లేదా కొబ్బరి నూనె వంటివి కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని నేరుగా స్కాల్ప్, హెయిర్‌కు అప్లై చేసి మసాజ్ చేయండి. సుమారు 30 నిమిషాల నుండి గంట వరకు అలాగే ఉంచుకోవాలి. మీ జుట్టు సంరక్షణ దినచర్యకు అల్లం ఉపయోగించే ముందు సంబంధిత నిపుణులను సంప్రదించాలి.
- అల్లంను నేరుగా తలకు అప్లై చేస్తే చర్మం చికాకు వస్తుంది. ఎరుపు లేదా మంట వంటి అలెర్జీకి కారణం కావొచ్చు. సున్నితమైన చర్మంపై అల్లం అధిక వినియోగం మంచిది కాదు. ముందు ప్యాచ్ టెస్ట్ చేయించాలి. అల్లం సాధారణంగా మంచిదే అయినప్పటికీ.. కొందరి చర్మానికి పడదు.






# ‘కంగువ’ సినిమా రివ్యూలపై జ్యోతిక సీరియస్




తమిళ స్టార్ సూర్య నటించిన ‘కంగువ’ సినిమా భారీ అంచనాలనడుమ విడుదలై బాక్సాఫీస్ బొక్కబోర్లా పడింది. ఊహించని ఫలితాలను చూసి మూవీ టీమ్ కళ్లుబైర్లు కమ్మాయి. దీంతో ప్రస్తుతం సూర్య.. ఎలాగైనా హిట్ కొట్టాలని ప్రయత్నిస్తున్నాడు. ఈ క్రమంలోనే ‘కంగువ’ సినిమా రివ్యూలపై హీరోయిన్, సూర్య సతీమణి జ్యోతిక ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. చాలా సినిమాల కంటే ‘కంగువ’ బెటర్ అని అన్నారు. కొన్ని చెత్త సినిమాలు కూడా బాక్సాఫీస్ దగ్గర కమర్షియల్‌గా రాణించాయని, వాటితో పోల్చుకుంటే ‘కంగువ’ చాలా బెటర్ అని జ్యోతిక చెప్పింది. “దక్షిణాదిలో చాలా చెత్త సినిమాలు కమర్షియల్‌గా విజయం సాధించి వసూళ్లు సాధించిన సందర్భాలు ఉన్నాయి. నా భర్త నటించిన ‘కంగువా’ విషయంలో సమీక్షలు మరీ దారుణంగా రాశారు. ఏమాత్రం విచక్షణ లేకుండా రివ్యూలు రాశారనిపించింది. సినిమా ఆరంభంలో కొద్దిసేపు ప్రేక్షకులకు కనెక్ట్ కాలేదు. అలాగే కొన్ని చోట్ల సన్నివేశాలు ఆశించిన స్థాయిని అందుకోలేకపోయి ఉండవచ్చు. కానీ, అది చేయడానికి టీమ్ ఎంతో కష్టపడింది. ‘కంగువా’ను వైవిధ్య చిత్రంగా తీర్చిదిద్దింది. కానీ, మీడియా వ్యవహరించిన తీరు న్యాయంగా లేదు” అని ఓ టాక్ షోలో అన్నారు.





## ‘అవతార్’కు కావాలనే నో చెప్పా

‘అవతార్’ ఈ సినిమా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇది ప్రపంచవ్యాప్తంగా ఒక సంచలనం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి సినీ ప్రేమికుడిని ఆకట్టుకున్న సినిమా ఇది. ఇదొక విజువల్ వండర్ అనే చెప్పాలి.

ఇలాంటి సినిమాలో అవకాశం వస్తే ఎవరైనా వద్దంటారా..? కలలో కూడా కాదనరు. కానీ బాలీవుడ్ నటుడు గోవింద మాత్రం ఈ సినిమాలో నటించే అవకాశం వచ్చినా తిరస్కరించారట. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న గోవింద ఈ విషయాన్ని వెల్లడించారు. మరికొన్ని విషయాలను కూడా ఆయన పంచుకున్నారు.

“అమెరికాలో ఉన్న సర్దార్‌కు నేను బిజినెస్ ఐడియా ఇచ్చాను. అది బాగా పాపులర్ కావడంతో అతడు నన్ను జేమ్స్ కామెరూన్ దగ్గరకు తీసుకెళ్లాడు. ఆ దిగ్గజ దర్శకుడితో నేను డిన్నర్ చేశాను. అప్పుడే ఆయన నాకు ‘అవతార్’లో అవకాశం గురించి వివరించారు. ఈ సినిమాలో కీలకమైన ‘స్పైడర్’ పాత్రలో నటిస్తావా అని అడిగారు. రూ.18 కోట్లు పారితోషికం ఇస్తామని అన్నారు. 410 రోజులు షూటింగ్ ఉంటుందన్నారు. ఓకే అన్నాను, కానీ, శరీరానికి పెయింట్ వేసుకోవాల్సి వస్తుందన్నారు. దీంతో ఆ ఆఫర్‌ను తిరస్కరించాను. ‘మీ రూ.18 కోట్లు నాకు వద్దు. శరీరానికి అలా పెయింట్ వేసుకుంటే నేను ఆసుపత్రిలో చేరాల్సి వస్తుంది’ అని వాళ్లతో చెప్పేశాను. తర్వాత ఆ పాత్రలో నటించిన నటుడిని చూసి ఆశ్చర్యపోయాను. అంత గొప్పగా నటించాడు’’ అని గోవింద చెప్పారు.



## అప్పటికీ ఇప్పటికీ పవన్ ఒకేలా ఉన్నారు..!

పవర్ స్టార్ పవన్ కల్యాణ్‌పై టాలీవుడ్ బ్యూటీ నిధి అగర్వాల్ ఇంట్రస్టింగ్ కామెంట్స్ చేశారు. ప్రస్తుతం బడా హీరోల సరసన నటిస్తూ అమ్మడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ‘రాజాసాబ్’లో ప్రభాస్ సరసన కనిపించనున్న ఈ బ్యూటీ.. పవన్ కల్యాణ్‌తో కలిసి ‘హరిహర వీరమల్లు’లో నటిస్తోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నిధి.. పవన్ కల్యాణ్‌తో కలిసి నటించడాన్ని జీవితంలో వచ్చే ఒక అరుదైన అవకాశంగానే భావిస్తానని చెప్పింది. పవన్ నుంచి తాను ఎంతో నేర్చుకుంటున్నానని తెలిపింది. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం అయిన తర్వాత పవన్ గురించి కూడా ఆమె ప్రస్తావించింది.

“ఇండస్ట్రీకి రావడం కోసమే మోడలింగ్ రంగంలోకి వెళ్లాను. సినీ నేపథ్యం లేకపోవడంతో మోడలింగ్ ద్వారా ఇండస్ట్రీకి వచ్చాను. ప్రస్తుతం టాలీవుడ్‌లో చేస్తోన్న రెండూ భారీ ప్రాజెక్ట్‌లే. పవన్ కల్యాణ్ ‘హరి హర వీరమల్లు’ పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా రానుంది. ఈ సినిమా కోసం నేను రెండున్నర నెలలు గుర్రపుస్వారీ నేర్చుకున్నాను. భరతనాట్యం, కథక్‌లోనూ శిక్షణ తీసుకున్నాను. పవన్‌తో కలిసి నటించడం ఎప్పటికీ మర్చిపోలేని అనుభవం. ఆయన గొప్ప మేధావి. సాహిత్యంపై పట్టు ఉంది. ఆయన ధైర్యాన్ని అభినందించాలి. డిప్యూటీ సీఎం కాకముందు నుంచే ఈ సినిమా షూటింగ్ ప్రారంభమైంది. ఆ తర్వాత ఆయన ఎన్నికల సమయంలో బిజీగా ఉండడంతో కొన్ని రోజులు చిత్రీకరణ వాయిదా వేశాం. డిప్యూటీ సీఎం అయ్యాక మళ్లీ షూటింగ్‌లో పాల్గొన్నారు. అప్పటికీ, ఇప్పటికీ అలానే ఉన్నారు. కొంచెం కూడా మార్పులేదు” అన్నారు.

## ‘ప్రియాంక’ను ఒంటరిగా వ్యాన్‌లోకి రమ్మన్న డైరెక్టర్

‘ప్రియాంక చోప్రా’.. పరిచయం అక్కర్లేని నటి. బాలీవుడ్‌లోని టాప్ హీరోయిన్‌గా ఎదిగిన ఆమె.. ప్రస్తుతం హాలీవుడ్‌లో వరుస సినిమాలు చేస్తోంది. తాజాగా రాజమౌళి-మహేష్ బాబు కాంబోలో వస్తున్న సినిమాలో నటిస్తోంది. అయితే తాగా ఆమె తల్లి మాట్లాడుతూ.. ఇండస్ట్రీలోకి వచ్చిన తొలినాళ్లలో ప్రియాంక ఎదుర్కొన్న సమస్యలను వివరించారు. క్యాస్టింగ్ కోచ్ సమస్య కూడా ఎదురైందని చెప్పారు. ఒకానొక సమయంలో తన కూతురిని క్యారవ్యాన్‌లోకి ఒంటరిగా పంపాలని, కథ ప్రియాంకకు ఒంటరిగా చెప్తానని ఒక డైరెక్టర్ చెప్పాడని ఆమె చెప్పుకొచ్చింది. “కెరీర్ స్టార్టింగ్‌లో నేను ఎప్పుడూ ప్రియాంకతోనే ఉండేదాన్ని. సెట్స్‌లో ఉన్నంత సేపు ఒక దెయ్యంలా ప్రియాంక వెంటే ఉండేదాన్ని. తనకు ఏ ఇబ్బంది వచ్చినా నాకు చెప్పుకునేది. ఒకసారి ఓ డైరెక్టర్ మా ఇద్దరిని క్యారవాన్‌లోకి రమ్మన్నాడు. మేం వెళ్లాం. కాసేపటికే ఆ దర్శకుడు నన్ను బయటకు వెళ్లమన్నాడు. కథ ప్రియాంకకు ఒంటరిగా చెప్పాలన్నాడు. దాంతో నేను బయటకు వచ్చేశాను. ఆ పరిస్థితిని ప్రియాంక చాలా బాగా హ్యాండిల్ చేసింది. మా అమ్మ లేకుండా నాకు కథ చెప్తే నేనెలా సినిమా చేస్తా అని చెప్పి తను కూడా బయటకు వచ్చింది”అని ప్రియాంక తల్లి చెప్పారు. కానీ ఆ దర్శకుడు ఎవరు అన్నది మాత్రం చెప్పలేదు.